మానేరు **జనత** ®
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక
09.03.2025 ఆదివారం Sunday
సంపుటి (Volume): 09 సంచిక (Issue) : 325
పేజీలు : 8 Pages : 8
Published from : Karimnagar

## నేడు ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్



- చరిత్ర సృష్టించేందుకు సిద్ధమైన భారత్
- టీమిండియాకు 37 ఏళ్ల రికార్డు బ్రేక్ ఛాన్స్
- అద్భుతమైన ఫామ్ లో భారత కీలక ఆటగాళ్లు
- విజయాలతో స్వారీ చేస్తున్న ఇండియా
- ఛాంపియన్స్ ట్రోఫీలో వరుసగా మూడోసారి ఫైనల్‌లోకి అడుగు

07

సమస్య ఏదైనా
జనం కోసం జనతా..
ఇదే మా ఆహ్వానం
ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధి మీడియా
ప్రజా సమస్యలను వెలికితీసి..
వాటి పరిష్కారానికి పునాది వేసేది మీడియా
మీ సమస్య ఏదైనా మీ తరుపున నిలబడి
అటు అధికారులను గానీ,ఇటు రాజకీయ నాయకులను గానీ
నిలదీస్తూ. నిజాన్ని నిగ్గు తేలుస్తుంది జనతా..
రండి..మీ కలాన్ని కదపండి..
మీ గళాన్ని వినిపించండి.
అందరం కలిసికట్టుగా..
"జనతా"తో కలిసి ప్రజా సమస్యలపై పోరాడుదాం..!!
మొక్కవోని దీక్షతో పని చేద్దాం.. తగ్గేదేలే..!
జనం కోసం "జనతా"..
ఔత్సాహికులు..
సంప్రదించాల్సిన మొబైల్ నంబర్.. 7989867251
- ఎడిటర్



# అన్నగా మాటిస్తున్నా..
# కోటీశ్వరులను చేస్తా

## మహిళాశక్తితో రాష్ట్రానికి గ్రహణం వీడింది

- ఆడబిడ్డల ఆశీర్వాదంతో ఇందిరమ్మ పాలన వచ్చింది
- అన్ని రంగాల్లో మహిళలు సాధికారత సాధించేలా పనులు అప్పగింత
- మహిళాశక్తి సభలో సిఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్, జనతా న్యూస్:** ఆడబిడ్డల ఆశీర్వాదంతో తెలంగాణలో చంద్ర గ్రహణం తొల గిపోయిందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సికింద్రాబాద్ పరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన మహిళా శక్తి సభలో సీఎం ప్రసంగించారు. 'ఏ మార్పు కావాలని ఆడబిడ్డలు ఆశీర్వదించారో ఆ మార్పు ఇప్పుడు పరేడ్ గ్రౌండ్‌లో కనిపిస్తోందని అన్నారు.. మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తేనే రాష్ట్రం 1ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ అవుతుందని కేబినెట్ మీటింగ్‌లో నిర్ణయిం చాం. ఆడ బిడ్డలు తలచుకుంటే వన్ ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థ

మిగతా 2 లో

# ప్రపంచంలో నేనే అధిక సంపన్నుడిని

అతివలకు బీఎన్ఎస్ రక్షణ ఛత్రం.. పడతులపై నేరాలకు పాల్పడితే ఉరే



- కోట్ల మంది మహిళామణుల ఆశీస్సులు నా సొంతం.. అవే నా సంపద, బలం
- మహిళా దినోత్సవ సభలో ప్రధాని మోదీ

నవ్‌సారి, జనతా న్యూస్: మహిళల భద్రతకు తమ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ప్రధాని మోదీ ఉద్ఘాటించారు. వారిపై జరిగే నేరాల కట్టడికి కఠిన చట్టాలు రూపొందించడం తోపాటు నియమ,

మిగతా 2 లో

# హంపిలో దారుణం



04

- విదేశీ టూరిస్ట్‌పై గ్యాంగ్ రేప్
- దుండగుల కోసం పోలీసుల గాలింపు




## అఖిలపక్ష సమావేశానికి
# ఆ పార్టీల డుమ్మా

## బీజేపీ, బీఆర్ఎస్‌ది ఒకటే వైఖరి అని తేలిపోయింది

- కావాలనే హాజరు కాలేదంటున్న కాంగ్రెస్
- రెండు పార్టీల తీరును ఎండగట్టేందుకు మరో అవకాశం
- వారి స్టాండ్ తెలిసిపోతుందని దూరం

**హైదరాబాద్, జనతా న్యూస్:** కేంద్రం నుంచి రావాల్సిన నిధులు రాబట్టేందుకు, పార్లమెంటులో వివిధ అంశాలపై ఉమ్మడిగా పోరాడేందుకు ఉద్దేశించిన రాష్ట్ర ప్రభుత్వం ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీజేపీ, బీఆర్ఎస్ ఎంపీలు దూరంగా ఉండడం రాజకీయ దుమారం రేపుతోంది. ఈ రెండుపార్టీలను ఇరుకున పెట్టేలా సిఎం రేవంత్ రెడ్డి చేసిన ప్రయత్నం ఫలించింది.

మిగతా 2 లో

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు



- రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం
- ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
- త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



# ట్రోల్ రాయుళ్ల తోలు తీస్తాం

- చేతిలో ఫోనుంది కదాని హద్దు మీరొద్దు
- మహిళా కమిషన్ సీరియస్ వార్నింగ్
- దుష్ప్రచారంపై కమిషన్‌కు సింగర్ కల్పన ఫిర్యాదు



# సమస్యలపై చర్చిద్దాం ఢిల్లీకి రండి

- అక్కడ అఖిలపక్షం పెడితే తేలుస్తాం
- కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి రఘునందన్ సవాల్

# మహిళా రిజర్వేషన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలి

మహిళా దినోత్సవ వేడుకల్లో కవిత

03



## బీజేపీ బీటీమ్‌గా బీఆర్ఎస్

బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే
అఖిలపక్షం పెట్టండని అంటూ..డుమ్మా కొట్టారు
రెండుపార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క



02

## రైల్వే పెండింగ్ ప్రాజెక్టులకు
# నిధులు ఇవ్వండి

- కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలి
- రైల్వేశాఖ మంత్రికి రాష్ట్ర మంత్రులు వినతి



# ప్రాంతీయ పార్టీల దుష్ప్రచారమే!

## బీజేపీ నిజామాబాద్ ఎంపీ అరవింద్



**నిజామాబాద్, మార్చి 8:** డీలిమిటేషన్ వల్ల దక్షిదిలో సీట్లు తగ్గుతాయన్నది ఉత్త ప్రచారమని నిజామాబాద్ బిజెపి ధర్మపురి అరవింద్ కొట్టి పారేశారు. ఇది కావాలని చేస్తున్న దుష్ప్రచారం అన్నారు. కేవలం ప్రాంతీయ పార్టీల తప్పుడు ప్రచారమని బీజేపీ నేత, నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. శనివారం నిజామాబాద్‌లో ఎంపీ ధర్మపురి అరవింద్ మీడియా ప్రతినిధులతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తల సమిష్టి కృషితో ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించిందని.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ గెలుపు మాదేనని ధీమా వ్యక్తం చేశారు. ఆల్ పార్టీల ఎంపీల సమావేశంలోనూ కాంగ్రెస్ రాజకీయం చేసిందని.. తమకు ప్రోటోకాల్ మేరకు ఆహ్వానం అందలేదని తెలిపారు. మార్చి 8న మహిళా దినోత్సవమని తెలిసి కూడా అదే రోజు సమావేశం ఎలా ఏర్పాటు చేస్తారని ప్రశ్నించారు. ముందస్తు షెడ్యూల్ వల్లే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు వెళ్లలేదని స్పష్టత ఇచ్చారు. కాంగ్రెస్‌కు దళితులపై ప్రేమ ఉంటే సీఎం కుర్చీ ఇచ్చేయాలని డిమాండ్ చేశారు. తప్పుడు లెక్కలతో బీసీ రిజర్వేషన్ చట్టం ఎలా చేస్తారని ప్రశ్నించారు. నిజామాబాద్‌లో నవోదయ విద్యాలయం ఏర్పాటుకు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి అడ్డుపుల్ల వేస్తున్నారని.. నవోదయ నిజామాబాద్ రూరల్‌లో వద్దని.. బోధన్‌లోని నిజాం సుగర్స్ భూమిలో ఏర్పాటు చేయాలనడం సిగ్గు చేటని విమర్శించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు చేతగాని దద్దమ్మలు అని.. వాళ్ల పని కూడా నేనే చేయాల్సి వస్తోందని ఘాటు విమర్శలు చేశారు. రేవంత్ సర్కార్ బీజేపీ ఎమ్మెల్యేలకు నిధులు ఇవ్వడం లేదని మండిపడ్డారు.

# రీజినల్ రింగ్‌రోడ్డుకు త్వరలోనే ముందడుగు

- నితిన్ గడ్కరీతో ఇప్పటికే దీనిపై చర్చించాం
- రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశాం
- ఆరాంఘర నుంచి శంషాబాద్ వరకు సిగ్నల్ ఫ్రీ రోడ్డు
- త్వరలోనే కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ ప్రారంభిస్తారు
- మీడియా సమావేశంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, మార్చి 8:** రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) గురించి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీతో చర్చించామని.. ఫైనాన్స్‌కు సంబంధించిన ట్రైపార్టీ అగ్రిమెంట్ జరగాల్సి ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని గడ్కరీకి విజ్ఞప్తి చేశామన్నారు. ఈ మే-రకు భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడారు. 'కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో రాష్ట్రంలో 10 జాతీయ రహదారులను పూర్తి చేశామన్నారు. పార్లమెంట్ సమావేశాల అనంతరం ఈ 10 జాతీయ రహదారులను ప్రారంభిస్తాం. ప్రారంభోత్సవానికి కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ వస్తారని తెలిపారు. రీజినల్ రింగ్ రోడ్డు (ఆర్‌ఆర్‌ఆర్) ఉత్తర భాగంపై గడ్కరీతో చర్చించాం. ఉత్తర భాగం భూ సేకరణకు సంబంధించి 50 శాతం వ్యయాన్ని కేంద్రం భరిస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం ఫ్లైఓవర్ల కింద భూసేకరణ పూర్తి చేయాలి. అలా చేస్తేనే వాటి కింద రోడ్డు వేయడానికి ఆస్కారం ఉంటుంది. ఆరు ప్రాంతాల్లో భూసేకరణ పూర్తికాకపోవడంతో అంబర్‌పేట ఫ్లైవర్ కింది భాగం పూర్తి కాలేదన్నారు. హైదారాబాద్-పుణే మార్గంలో బీహెచ్‌ఈఎల్ వద్ద జాతీయ రహదారి 65 లో ఫ్లైఓవర్ పూర్తి అయ్యింది. ఇక్కడినుంచి సిగ్నల్ ఫ్రీగా వెళ్లొచ్చు. పారిశ్రామిక అవసరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జాతీయ రహదారి 61 (17 కి.మీ), ఎన్‌హెచ్ 65 (22 కి.మీ.) పూర్తి అయ్యింది. జనగాం - దుద్దెడ మార్గంలో భూసేకరణ పూర్తి చేయాల్సి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం త్వరగా భూసేకరణ చేసి ఇస్తే.. అంతే త్వరగా రోడ్డు పూర్తి చేస్తాం. ఖమ్మం - విజయవాడ మధ్య వెంకటాయపల్లి నుంచి బ్రాహ్మణపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతున్నాయని కేంద్రమంత్రి అన్నారు. ఆర్‌ఆర్‌ఆర్ అంచనా వ్యయం రూ.18,772 కోట్లు అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు.. రూ.300 కోట్లతో ఆరాంఘర్ నుంచి శంషాబాద్ వరకు ఆరు లేన్ల నేషనల్ హైవే పూర్తి చేసామని వెల్లడించారు.. శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వెళ్లేవారికి సిగ్నల్ ఫ్రీ రోడ్ అవుతుందన్నారు.. పార్లమెంట్ సమావేశాల తర్వాత నితిన్ గడ్కరీ పనులు ప్రారంభిస్తారని తెలిపారు. కాంగ్రెస్ గురుంచి తాను మాట్లాడ దాల్చుకోలేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో వాళ్ళ కన్నా మాకు ఎక్కువ బాధ్యత ఉందని స్పష్టం చేశారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. వాళ్ళు చెప్పినవి మమ్మల్ని చేయమంటే ఎలా? అని ప్రశ్నించారు. తాము చెప్పినవి చేస్తామని.. 7.50 లక్షల కోట్ల రూపాయల అప్పు ఉన్నది అని అప్పుడు మాట్లాడి ఇప్పుడు మూడున్నర లక్ష కొట్లే ఉన్నాయని అనుకున్నా అని రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. 'నిన్న ఢిల్లీలో రేవంత్ రెడ్డి మాటలను చూస్తే.. ఇచ్చిన హామీల విషయంలో చేతులు ఎత్తేశారు? వాళ్ళు రాజకీయాలు మాట్లాడుతున్నారు? వాళ్ళకి ప్రజలు జవాబు చెబుతారు? తెలంగాణలో, దక్షిణాది లో ఒక్క పార్లమెంట్ సీట్ తగ్గదు.. జనాభా తగ్గిన సీట్లు తగ్గవు? స్టాలిన్, రేవంత్ లవి బోగస్ మాటలు.. తమిళం గురుంచి స్టాలిన్ చేసింది ఏమీ లేదు. ఎవరినైనా హింది నేర్చుకోవాలని ఒత్తిడి చేశామా? మాతృ భాషలోనే అప్పర్ ప్రైమరీ వరకు బోధన ఉండాలని మేము కోరుకుంటున్నామని బీజేపీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ మాకు చెప్పాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ స్వలాభం కోసం అనవసర ఆరోపణలు చేస్తోంది. తెలంగాణలో ఓట్లు, జనాభా తగ్గినా.. ఒక్క పార్లమెంట్ సీటు తగ్గదు. తమిళనాడు సీఎం స్టాలిన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసంబద్ధంగా మాట్లాడుతున్నారు. హిందీ భాషను ఎవరిపై బలవంతంగా రుద్దడం లేదు. తప్పుడు ప్రచారాలతో దేశానికి, ప్రజలకు ద్రోహం చేస్తున్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందు లిఖితపూర్వకంగా అనేక హామీలు ఇచ్చారు. ఇచ్చిన హామీలకు అతీగతీ లేదు. అధికారంలోకి వచ్చాక కొత్త ప్రాజెక్టులు ముందు వేసుకున్నారు. తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారు. కోచ్ ఫ్యాక్టరీ బడ్జెట్ అనుకున్న దానికంటే ఎక్కువ అయ్యింది. కోచ్ ఫ్యాక్టరీ నిర్మాణం వేగంగా జరుగుతోంది. వచ్చే సంవత్సరం నుంచి ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాంగ్రెస్ మంత్రులు వరంగల్ వెళ్లి చూసి రావాలని కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# అఖిలపక్ష సమావేశానికి డుమ్మా

మొదటి పేజీ తరువాయి

అలాగే ఈ రెండు పార్టీలు ఒక్కటే అని ప్రచారం చేసుకునే అవకాశం వచ్చింది. ఈ రెండు పార్టీల మధ్య లోపాయకారి అవగాహన ఉందని మొన్నటి ఎమ్మెల్సీ ఎన్నికల్లో బయటపడిందని ఇప్పటికే కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ఇప్పుడు అఖిలపక్షానికి ఎఐఎం హాజరుకాగా, బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా మెట్రో విస్తరణ, మూసీ ప్రక్షాళన, ఆర్ఆర్ఆర్‌కు నిధులు, ఫ్యూచర్ సిటీకి కేంద్రం నుంచి నిధులు రాబట్టేందుకు పార్లమెంటులో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించేందుకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన శనివారం ప్రజాభవన్‌లో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి రావాలని కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కి భట్టి విక్రమార్క స్వయంగా ఫోన్ చేసి ఆహ్వానించారు. బీఆర్ఎస్ రాజ్యసభ్య సభ్యులకు కూడా ఆహ్వానం పంపారు. వీరితోపాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్‌ను సైతం ఆహ్వానించారు. ఉదయం ఈ మేరకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఒక నోట్ విడుదల చేశారు. తాము సమావేశానికి రాలేమని, మహిళా దినోత్సవం కార్యక్రమాల్లో బిజీగా ఉన్నామని పేర్కొన్నారు. ముందుగా చెబితే ప్లాన్ చేసుకునేవారమని అన్నారు. బీజేపీ తెలంగాణ అభివృద్ధికి కట్టుబడి ఉందని పేర్కొన్నారు. పదేండ్లలో పది లక్షల కోట్ల రూపాయలను తెలంగాణ అభివృద్ధి కోసం ఖర్చు చేసిందని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి కోసం చిత్తశుద్ధితో కృషి చేస్తామని ప్రకటించారు. మరో వైపు బీఆర్ఎస్ రాజ్యసభ సభ్యులు కూడా ఈ సమావేశానికి



దూరంగా ఉన్నారు. ప్రస్తుతం కేఆర్ సురేశ్ రెడ్డి, వద్దిరాజు రవిచంద్ర, పార్థసారథి రెడ్డి, దామోదర్ రావు బీఆర్ఎస్ తరఫున రాజ్యసభ సభ్యులుగా కొనసాగుతున్నారు. వీళ్లు నలుగురు కూడా సమావేశానికి హాజరు కాలేదు. పార్టీ అధినేత కేసీఆర్ నిర్ణయం మేరకే సమావేశానికి దూరంగా ఉన్నట్టు చెబుతున్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ నుంచి గెలుపొందిన లోక్ సభ సభ్యులు, రాజ్యసభ ఎంపీలు సమావేశానికి హాజరయ్యారు. వీరితో పాటు ఎంఐఎం అధినేత, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ వచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని, కేంద్ర మంత్రులను పలుమార్లు కలిసి విజ్ఞాపన పత్రాలు సమర్పించారు. ముఖ్యంగా మూసీ నది ప్రక్షాళన, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్డు, ఫ్యూచర్ సిటీతో పాలు ఐటీఐఆర్, ఐఐఎం, బయ్యారం ఉక్కు పరిశ్రమ తదితర అంశాలను ప్రస్తావించారు. వినతి పత్రాలు తీసుకుంటున్న కేంద్ర ప్రభుత్వం నిధుల మంజూరు విషయాన్ని అటకెక్కించింది. దీంతో కేంద్ర మంత్రులు ఇద్దరున్నా నిధులు తేవడం లేదంటూ సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు చేశారు. మెట్రో విస్తరణకు, మూసీ ప్రక్షాళను కిషన్ రెడ్డే అడ్డుపడుతున్నారంటూ ఫైర్ అయ్యారు. మూసీ ప్రక్షాళన చేస్తే మొదటి తట్ట తానే మోస్తానని, తాను అడ్డుపడటం లేదని కిషన్ రెడ్డి క్లారిటీ ఇచ్చారు. ఆర్ఆర్ఆర్ అలైన్ మెంట్ మార్చుకుంటే బాగుండేదనే అభిప్రాయం వ్యక్తం కూడా చేశారు. మెట్రోకు తాను అడ్డుకాదని క్లారిటీ ఇచ్చారు. సమావేశానికి హాజరైతే ఇటు బీజేపీ, అటు బీఆర్ఎస్ తమ పార్టీ స్టాండ్‌ను కచ్చితంగా చెప్పాల్సి ఉంటుంది. అందుకే ఈ రెండు పార్టీల నేతలు హాజరు కాలేదని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే ది కాంగ్రెస్ విమర్శలకు పదును పెట్టేలా ఉంటుందని కూడా అంటున్నారు.

### హాజరుకాలేకపోతున్నానని కిషన్‌రెడ్డి సమాధానం

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన ఆల్ పార్టీ ఎంపీల సమావేశం శనివారం ప్రజాభవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి రావాల్సిందిగా అన్ని పార్టీల ఎంపీలతో పాటు కేంద్రమంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్‌కు స్వయంగా భట్టి విక్రమార్క ఫోన్ చేసి ఆహ్వానించారు. అయితే భట్టి ఆహ్వానంపై తెలంగాణ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. ఎంపీల సమావేశానికి హాజరుకాకూడదని బీజేపీ నిర్ణయించింది. ఈ మేరకు డిప్యూటీ సీఎం భట్టికి కిషన్ రెడ్డి లేఖ రాశారు.



# రైల్వే ప్రాజెక్టులకు నిధులు ఇవ్వండి

**హైదరాబాద్, మార్చి 8 :** రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్విన్ వైష్ణవ్‌కు రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సీతక్క, కొండా సురేఖ, వరంగల్ ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని కోరారు. కాజీపేట కేంద్రంగా డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. మహబూబ్ నగర్ జిల్లా దివిటిపల్లిలో జరిగే కార్యక్రమానికి హాజరవుతున్న ఆయనను శనివారం శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రలు కలిశారు. దాదాపు అరగంట సేపు రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులపై చర్చించారు. మంత్రుల విజ్ఞప్తిపై అశ్విన్ వైష్ణవ్ సానుకూలంగా స్పందించారు. అనంతరం మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి మేరకు వరంగల్ కు రింగ్ రోడ్డు ఇస్తామని మంత్రి ఒప్పుకున్నారని చెప్పారు. కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని కోరినట్టు చెప్పారు. వికారాబాద్ రైల్వేలైన్ పెండింగ్‌లో ఉందని, డోర్నకల్-భద్రాచలం రైల్వే లైన్ పెండింగ్ లో ఉందని చెప్పారు. నస్కల్-హసన్ పర్తి- చింతలపల్లి లైన్ గురించి అడిగామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ ప్రభుత్వం వరంగల్ ను అభివృద్ధి చేస్తామని మాటలతో కోటలు కట్టింది తప్ప పని చేయలేదన్నారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ.. దశాబ్దాల కాలంగా పెండింగ్లో ఉన్న రైల్వే కోచ్ ఫ్యాక్టరీ రైల్వే డివిజన్ సహా తదితర అంశాలపై విజ్ఞప్తి చేశామని చెప్పారు. బీజేపీ తరఫున కేంద్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి పెట్టాలని కోరారు. వరంగల్ లో ఎయిర్ పోర్టు అందుబాటులోకి వస్తే అన్ని రంగాల్లో అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ.. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారని చెప్పారు. రైల్వే డివిజన్ గా మార్చాలన్న అంశాన్నీ ప్రస్తావించామని ఆమె చెప్పారు. కాకతీయ టెక్స్టైల్ పార్కుకు కావలసిన విధంగా రైలు మార్గాలను ఏర్పాటు చేయాలని రైల్వే అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారని చెప్పారు. వరంగల్ ఎయిర్పోర్ట్ ,టెక్స్టైల్ ఇండస్ట్రీ మధ్య కావలసిన రైల్వే లైన్ పై పార్లమెంటు సమావేశాల్లో చర్చించనున్నట్టు కావ్య చెప్పారు.

# కరీంనగర్-తిరుపతి రైలు నడపండి

## రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం లేఖ

**హైదరాబాద్, మార్చి 8 :** తిరుమల శ్రీవారి దర్శనానికి ఉత్తర తెలంగాణ నుంచి భారీగా భక్తులు వెళ్తారని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. తిరుపతి వెళ్ళ వారి ప్రయాణికుల సమస్యలను దృష్టిలో ఉంచుకుని కరీంనగర్ నుంచి తిరుపతికి నిత్యం రైలు నడపాలని కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కు మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు . ఈ మేరకు ఆయనకు లేఖ రాశారు. కరీంనగర్ నుంచి తిరుపతి రైలు (12762) (ఆది ,గురు) ,తిరుపతి నుంచి కరీంనగర్ (12761)(బుధ,శని) రైలు ప్రస్తుతం వారానికి రెండు సార్లు మాత్రమే నడుస్తుంది. ఈ రైలును తాను ఎంపీగా ఉన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రజలు తిరుపతి వెళ్ళడానికి సులభతరంగా ఉంటుందని యూపీఏ ప్రభుత్వంలో ప్రారంభించడం జరిగింది. తరువాత ఈ రైలుని ప్రతిరోజూ నడిచేలా చర్యలు తీసుకోవాలని కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి గత 10 సంవత్సరాలుగా రైల్వే శాఖ మంత్రిగా మీకు , స్థానిక ఎంపీ బండి సంజయ్ కి విజ్ఞప్తి చేస్తున్నా. కరీంనగర్ నుంచి తిరుపతికి ప్రతి రోజు రైలు నడిపేలా చర్యలు తీసుకోండని మంత్రి పొన్నం కోరారు .

# బీజేపీ బీటీమ్‌గా బీఆర్ఎస్

- బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు రెండూ ఒక్కటే
- అఖిలపక్షం పెట్టండని అంటూ..డుమ్మా కొట్టారు
- రెండుపార్టీల తీరుపై మండిపడ్డ మంత్రి సీతక్క



**హైదరాబాద్, మార్చి 8:** బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు ఒక్కటే అని మరోమారు స్పష్టమయ్యిందని మంత్రి సీతక్క అన్నారు. బిజెపికి తోకపార్టీగా బిఆర్ఎస్ తయారయ్యిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశానికి బీఆర్ఎస్, బీజేపీ పార్టీ ఎంపీలు హాజరుకాకపోవడంపై మంత్రి సీతక్క ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. బీజేపీకి బీఆర్ఎస్ పార్టీ బీ టీం అని మరోసారి రుజువైందన్నారు. కేసులు ఉన్నాయి కాబట్టే వారు కేంద్రంపై పోరాటం అంటే సమయానికి ఎగ్గొడతారని విమర్శించారు. బీఆర్ఎస్‌కు సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర ప్రయోజనాలు పట్టవన్నారు. అందుకే అఖిలపక్ష ఎంపీల సమావేశానికి రాలేదన్నారు. అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాలని పదే పదే కోరే బీఆర్ఎస్ ఈరోజు ఎందుకు రాలేదని ప్రశ్నించారు. కేంద్రంపై ఏ విధంగా పోరాటం చేయాలో ఎందుకు చెప్పలేదని మంత్రి విరుచుకుపడ్డారు. అలాగే మాజీ మంత్రి హరీష్‌రావుపై కూడా సీతక్క ఫైర్ అయ్యారు. కేసీఆర్ ఫామ్ హౌజ్‌లో ఎకరానికి కోటి పంట ఎలా పండించారో సక్సెస్ ఫార్ములా చెప్పాలన్నారు. 'ఓడిపోయిన మీ ఇంటి మహిళను మండలికి పంపి అదే మహిళా సాధికారత అన్నారు. పదేండ్లు అధికారంలో ఉండి పావలా వడ్డీ రుణాలు కూడా ఇవ్వలేదు. మహిళలకు ఫ్రీ బస్సు పెడితే కూడా ఓర్చుకోవడం లేదు. మహిళలను మేము బస్సులకు ఓనర్లను చేస్తున్నాం. హరీష్ రావు నీ కూతురులాగే ఆడబిడ్డలు ఎదగాలని ఆశీర్వదించండి. బీసీ ఉద్యమానికి కూడా తానే చాంపియన్ కావాలని కవిత వచ్చారు.. మేము మహిళలకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేరుస్తాం. ఏడాదిలో 54 వేల ఉద్యోగాలు ఇచ్చాం.. కానీ గ్రాడ్యుయేట్స్ బీజేపీకి ఎలా ఓటు వేశారో తెలియడం లేదన్నారు. ప్రచారంలో మేము వెనుకబడ్డం వల్లనే మేము ఓడిపోయాం' అని మంత్రి సీతక్క చెప్పుకొచ్చారు. అలాగే ఆల్ పార్టీ ఎంపీల మీటింగ్‌కు హాజరుకాకపోవడంపై బీజేపీ, బీఆర్ఎస్‌లపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలపై అఖిలపక్షం పెట్టాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు అన్నాయని.. ఈరోజు ఎంపీల మీటింగ్ కూడా అఖిలపక్షం లాంటిదే అని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం సహకారం కోసం ఎట్లా వ్యవహరించాలని సొల్యూషన్ కోసం ఎంపీల మీటింగ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని.. దానికి బీజేపీ, బీఆర్ఎస్ హాజరుకాలేదన్నారు. ప్రజా సమస్యల పట్ల ప్రభుత్వం పట్ల బీజేపీకి, బీఆర్ఎస్‌కు చిత్తశుద్ధి లేదని మండిపడ్డారు. ప్రధాని మోడీ డైరెక్షన్‌లో నడిచే స్థాయికి బీఆర్ఎస్ దిగజారిపోయిందన్నారు. కేసీఆర్ ప్రతిపక్ష పాత్ర వదిలేసి ఔట్ సోర్సింగ్‌లో అల్లునికి, కొడుకుకి ఇచ్చారన్నారు. రెండు పార్టీల డ్రామాలు రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని తెలిపారు. సమావేశాన్ని ఎందుకు బైకాట్ చేశారో తెలంగాణ ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ÷ఖజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓట్లు తప్ప ప్రజా సమస్యలు పట్టవని విరుచుకుపడ్డారు. బీజేపీ వేసే డ్రామాను బీఆర్ఎస్ కూడా వేస్తోందన్నారు. తెలంగాణ పథకాలు దేశవ్యాప్తంగా చర్చకు రావడంతో బీఆర్ఎస్, బీజేపీకి మింగుడు పడటం లేదన్నారు. 'ఒకడు కాంగ్రెస్ ప్రభుత్వమే ఉండదని అంటడు. ఇంకొకడు ఎమ్మెల్యేలు ఉండరని అంటడు. రెండు పార్టీల నాయకులు జలసితో రాజకీయ కుట్రలు చేస్తున్నారని అంటూ మండిపడ్డారు. గత ప్రభుత్వంలో రావాల్సిన బిల్లుల కోసం కాంట్రాక్టర్లతో ధర్నాలు చేయిస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం దగ్గరకు పాజిటివ్‌గాపోవాలని సీఎం రేవంత్ రెడ్డి చేస్తున్న ప్రయత్నాన్ని నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికార పక్షం, ప్రతిపక్షాలు కలిసి పని చేయాల్సిన అవసరం ఉందని అద్దం దయాకర్ పేర్కొన్నారు.

# ప్రపంచంలో నేనే అధిక సంపన్నుడిని

మొదటి పేజీ తరువాయి

నిబంధనలను కూడా కఠినతరం చేశామని వెల్లడించారు. మహిళలపై అత్యాచారానికి పాల్పడడం సహా అమానుషాలకు ఒడిగట్టే వారికి ఉరిశిక్ష విధించేలా చట్టాలను రూపొందించినట్టు తెలిపారు. బ్రిటీష్ కాలంనాటి ఐపీసీ సెక్షన్ స్థానంలో తీసుకువచ్చిన భారతీయ న్యాయ సంహిత(బీఎన్ఎస్).. మహిళలకు రక్షణ కవచంగా మారిందన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గుజరాత్‌లోని నవ్‌సారి జిల్లాలో ఉన్న వాంసి బోర్సి గ్రామంలో శనివారం నిర్వహించిన మహిళా దినోత్సవంలో ప్రధాని మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళల నేతృత్వంలో దేశం వేగవంతమైన పురోభివృద్ధి దిశగా దూసుకుపోతోందన్నారు. "మహిళలపై అత్యాచారాలు, అమానుషాలకు పాల్పడేవారికి ఉరిశిక్ష విధించేలా మా ప్రభుత్వం చట్టాలు తీసుకువచ్చింది.

### ప్రపంచంలోనే అధిక సంపన్నుడిని!

ప్రపంచంలోనే తాను అధిక సంపన్నుడినని ప్రధాని మోదీ చమత్కరించారు. "ఔను! ప్రపంచంలోనే నేను అధిక సంపన్నుడిని. అయితే.. ధనం రూపంలో సంపన్నుడిని కాదు. కోట్లాది మంది తల్లులు, సోదరీమణులు, కుమార్తెల ఆశీస్సుల కారణంగా నేను అధిక సంపన్నుడిని. వారి ఆశీర్వాదాలే నాకు ఎనలేని శక్తి. అదే మూలధనం, అదే రక్షణ కవచం" అని ప్రధాని వ్యాఖ్యానించారు. ముస్లిం మహిళల జీవితాలను రక్షించేందుకు ట్రిపుల్ తలాక్‌కు వ్యతిరేకంగా కఠిన చట్టం తీసుకువచ్చామన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నామని, 90 లక్షల స్వయం సహాయక బృందాల్లో 10 కోట్ల మందికిపైగా మహిళలు ఉన్నారని, వారంతా ఆర్థికంగా సాధికారత పొందారని మోదీ తెలిపారు. 'లఖ్‌పతి దీదీ' కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు.

మానేరు జనత
తెలుగు దినపత్రిక | ఇది జనం గొంతుక
www.epaperjanathadaily.in
ఆదివారం 9 మార్చి 2025


# మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయాలి



**హైదరాబాద్, మార్చి 8 :** మహిళా రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయకపోవడంతో మహిళలు రాజకీయంగా నష్టపోతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత అన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టాన్ని జనగణనతో ముడిపెట్టి కేంద్రం ఇప్పటికీ అమలు చేయడం లేదని విమర్శించారు. మహిళా రిజర్వేషన్లు అమలుకానందు వల్ల మహారాష్ట్ర, ఢిల్లీ, హర్యాన వంటి ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో మహిళలు తీవ్రంగా నష్టపోయారని చెప్పారు. జనగణనకు బడ్జెట్‌లో నిధులు ఎందుకు కేటాయించలేదని ప్రశ్నించారు. హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్సీ కవిత పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జనగణన త్వరగా పూర్తిచేస్తే.. రాబోయే బీహార్, తమిళనాడు వంటి రాష్ట్రాల్లో మరింత మంది మహిళలు ఎమ్మెల్యేలుగా అవుతారన్నారు. ప్రతీ మహిళకు రూ.2500 ఇస్తామన్న హామీని అమలు చేసే వరకు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంటాడుతామని చెప్పారు. మహిళా సంఘాల ద్వారా కిరాయికి తీసుకుంటున్న బస్సులకు ఆర్టీసీ సకాలంలో కిరాయి చెల్లిస్తుందో లేదో స్పష్టత ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీ, ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం జీతాలు పెంచకపోవడం సరికాదని విమర్శించారు. మహిళలను ఎలా కోటీశ్వరులను చేస్తారో నిర్దిష్టమైన ప్రణాళికను ప్రభుత్వం బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ మహిళా కేంద్రీకృత పాలన చేశారని వెల్లడించారు. మహిళల కోసం అనేక పథకాలు, కార్యక్రమాలు చేపట్టారని చెప్పారు. కేసీఆర్ పెట్టిన పథకాలను తీసేసే కర్కోటక ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేరళ ప్రభుత్వ పాఠ్య పుస్తకాల్లో మహిళా, పురుషుల సమానత్వపు బొమ్మలు ప్రచురిస్తున్నారని వెల్లడించారు. అలాంటి చర్యలు తెలంగాణలో కూడా రావాల్సి ఉందన్నారు. 'సమాజం ఎదుగుదలలో మహిళల పాత్ర గణనీయం. ప్రపంచ వ్యాప్తంగా మహిళలకు సమాన హక్కులు, గౌరవం, నిర్ణయాధికారం రావాల్సి ఉంది. అప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది. చిట్యాల ఐలమ్మ, రాణి రుద్రమాదేవి వంటి వీర మహిళలు తెలంగాణ గడ్డపై పుట్టడం మనకు గర్వకారణం. మహిళలకు కులమతాలు లేవు.. మహిళలది ఒకే కులం. మహిళలలు ఐక్యంగా ఉండి హక్కులను సాధించుకోవాలి. ఇళ్లలో మహిళలు ద్వితియ శ్రేణి పౌరులుగా ఉంటున్నారన్న వాదన వీగిపోవాలి. అమెరికాలో 40 శాతం మహిళలు ఉద్యోగాలు చేస్తుంటే, భారత్‌లో మాత్రం అది 17 శాతంగానే ఉంది. దేశంలో 50 శాతం మహిళలు ఉద్యగాలు చేస్తే దేశ జీడీపీకి మనం 5 లక్షల కోట్ల ఆదాయం ఇవ్వగలుగుతాం. కానీ మహిళలు ఉద్యోగాలు చేయదగడానికి గల సౌకర్యాలు ఉన్నాయా అన్నది ఆలోచించాలి. భూగర్భ గనులల్లో పనిచేయడం నుంచి అంతరిక్షంలోకి వెళ్లే వరకు మహిళలు ఎదిగారు. అయినా అనేక అవాంతరాలు ఉన్నాయి. వాటిని అధిగమించాల్సిన అవసరం ఉంది' అని చెప్పారు.

# అన్నగా మాటిస్తున్నా.. కోటీశ్వరులను చేస్తా

మొదటి పేజీ తరువాయి

సాధన పెద్ద కష్టం కాదని అన్నారు.. 65 లక్షల మంది స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా ఉన్నారు. పాఠశాలల నిర్వహణ, బడి పిల్లలకు కోటి 30లక్షల జతల యూనిఫామ్ కుట్టించే పని మహిళలకే అప్పగించాం అని వివరించారు. జిల్లా కేంద్రాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాలు కేటాయించాం. సోలార్ విద్యుత్ ఉత్పత్తి మహిళా సంఘాలకు ఇచ్చాం. ఆర్టీసీలో వెయ్యి ఎలక్ట్రిక్ బస్సులకు యజమానులు అవుతున్నారు. మహిళల సంక్షేమం, అభివృద్ధి కోసం సీతక్క, కొండా సురేఖ పనిచేస్తున్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు ఉండాలని సోనియాగాంధీ కృషి చేశారు. ఇందిరను అమ్మా అన్నారు.. ఎన్టీఆర్‌ను అన్నా అన్నారు.. నన్ను రేవంతన్న అంటున్నారు. మీతో పేగుబంధం కలిగిన మీ అన్నగా మాట ఇస్తున్నా.. మిమ్మల్ని కోటీశ్వరుల్ని చేస్తా' అని సీఎం అన్నారు.గత పదేళ్లు రాష్ట్రానికి చంద్రగ్రహణం పట్టిందని.. ఇప్పుడు చంద్రగ్రహణం అంతరించడంతో తెలంగాణలో మహిళలు స్వేచ్ఛగా ఉన్నారని సీఎం రేవంత్ రెడ్డి పరోక్షంగా బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించారు. తెలంగాణలో ఇందిరమ్మ పాలన రావాలని మహిళలు కోరుకున్నారని.. వారి కోరిక తెలంగాణలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలన, కాంగ్రెస్ పాలన మధ్య ఉన్న తేడాను మహిళలు గమనిస్తున్నారని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మహిళలను అన్ని రంగాల్లో విస్మరించిందని.. కేసీఆర్ మొదటి టర్మ్‌లో ఆయన కేబినెట్‌లో ఒక్క మహిళా కూడా లేకపోవడమే ఇందుకు నిదర్శమని విమర్శించారు. రాబోయే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించి గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. తెలంగాణలో 65 లక్షల మంది మహిళలు స్వయం సహాయ సంఘాల్లో ఉన్నారని.. రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్ నిర్వహణ వారికే అప్పగించామని తెలిపారు. గవర్నమెంట్ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ కుట్టే బాధ్యతను కూడా మహిళా స్వయం సహాయ సంఘాలకే ఇచ్చామని గుర్తు చేశారు. రాబోయే రోజుల్లో ప్రతి మండలంలో మహిళా సంఘాలకు రైస్ మిల్లులు, గోడౌన్లు కట్టించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. మహిళా సంఘాలు కార్పొరేట్ కంపెనీలతో పోటీ పడేలా చేస్తామని.. ఇందుకోసం ప్రతి జిల్లాలో ఇందిరా శక్తి భవనాలు నిర్మిస్తున్నామని చెప్పారు. సోలార్ ఉత్పత్తిలో అదానీ, అంబానీలతో మా ఆడబిడ్డలు పోటీపడేలా చేస్తామని పేర్కొన్నారు. ఎండకు పంటలు ఎండిన బీఆర్ఎస్ నేతలు నన్ను తిడుతున్నారు.. ఎక్కడ చిన్నా ప్రమాదం జరిగినా నన్నే దూషిస్తున్నారు.. తనను తిడుతూ బీఆర్ఎస్ నేతలు పైశాచికానందం పొందుతున్నారని ఫైర్ అయ్యారు. ఈ వేదికపై మంత్రులు సీతక్క, కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ తదితరులు పల్గొన్నారు.



# మహిళలు రాణించాలి

## మహిళా వర్సిటికి అంతర్జాతీయ ఖ్యాతి తేవాలి

## చాకలి ఐలమ్మ వర్సిటీలో పలు పనులకు శంకుస్థాపన

## ఆడపిల్లలకు ప్రోత్సాహం ఉంటుదన్న సిఎం రేవంత్

**హైదరాబాద్, మార్చి 8 :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలన్న రాజీవ్‌గాంధీ కలల్ని.. మహిళా వర్సిటీ విద్యార్థులు నిజం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలో రూ.550 కోట్ల విలువైన నూతన భవన నిర్మాణాలు, చారిత్రక కట్టడాల పునరుద్ధరణ పనులకు సీఎం.. శంకుస్థాపనలు చేశారు. ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే సందర్భం వస్తుందని, అందులో మీ ప్రాతినిధ్యం ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు సీఎం పేర్కొన్నారు. మహిళలకు అవకాశం ఇస్తే తమ చిత్తశుద్ధిని నిరూపించుకుని ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ యూనివర్సిటీలో చదువుకోవడం ఇక్కడి విద్యార్థుల అదృష్టమని, మీ అన్నగా ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం పథకాన్ని అమలు చేస్తున్నానన్న సీఎం రేవంత్ రెడ్డి.. స్వయం సహాయక సంఘాలను ప్రోత్సహించి వారికి పాఠశాలల నిర్వహణ బాధ్యత అప్పగించామని వివరించారు. ఆడబిడ్డలు వంటింటి కుందేళ్లు కాదని.. వారు వ్యాపారవేత్తలుగా రాణిస్తారన్న భావనతో ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. అదానీ, అంబానీలతో మహిళలు పోటీపడేలా కార్యాచరణ తీసుకుంటున్నామని తెలిపారు. అంతకుముందు విశ్వవిద్యాలయంలో దర్బార్ హాల్‌ను సీఎం సందర్శించారు. హైదరాబాద్ కోఠి ఉమెన్స్ కాలేజీకి వందేళ్ల చరిత్ర ఉందన్నారు. ఈ వర్శిటీకి చాకలి ఐలమ్మ పేరు పెట్టడం గొప్ప కీర్తి అని అన్నారు. చాకలి ఐలమ్మ మహిళా వర్శిటీలో పలు నూతన భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. వర్శిటీ అభివృద్ధి పనులకు రూ. 500 కోట్లు కేటాయిస్తున్నామని చెప్పారు. ఈ యూనివర్శిటీ అంతర్జాతీయ యూనివర్శిటీలతో పోటీ పడాలన్నారు. ఇక్కడ చదివిన ప్రతి ఆడబిడ్డ ప్రపంచ స్థాయిలో రాణించాలన్నారు. రెండున్నరేళ్లలో వర్శిటీ నిర్మాణం పూర్తవుతుందన్నారు. మహిళలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని స్పష్టం చేశారు. ఆడ బిడ్డలు అనాపైస లేకుండా గుడికి పోయినా ఖర్చు లేకుండా చేసినట్లు తెలిపారు. 200 యూనిట్ లకు ఉచిత విద్యుత్తు, మహిళలకు పాఠశాల నిర్వహణ బాధ్యత ఇచ్చామన్నారు. మహిళలకు 10 ఎలక్ట్రిక్ బస్సులు అందిస్తున్నామని తెలిపారు. మంత్రి పొన్నం ప్రభాకర్, ఎంపీలు అసదుద్దీన్ ఒవైసీ, అనిల్ కుమార్ యాదవ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ఉన్నతాధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు.

# ట్రోల్ రాయుళ్ల తోలు తీస్తాం

## మహిళా కమిషన్ సీరియస్ వార్నింగ్

**హైదరాబాద్, మార్చి 8 :** ట్రోల్ రాయుళ్ళకు మహిళా కమిషన్ సిరియస్ వార్నింగ్ ఇచ్చింది.. చేతిలో ఫోన్ ఉందని ఇష్టం వచ్చినట్టు పోస్టులు పెట్టితే కఠిన చర్యలు ఉంటాయని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద చెప్పారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఆమె మాట్లాడారు. 'మహిళను వెన్నంటూ ప్రోత్సాహించాలి.. తప్పా..తప్పు గా వ్యవహరించవద్దు.. మీ ఇంట్లో ఆడవారిలానే.. బయట మహిళను గౌరవించండి.. సోషల్ మీడియాలో మహిళపై అసభ్యకర పోస్ట్ లపై ఫోకస్ పెట్టాము.. నేను ఛార్జ్ తీసుకున్న వారనికే కొన్ని గైడ్ లైన్స్ ఇచ్చాము.. కానీ వాటిని పాటించడం లేదు.. మహిళలపై ట్రోలింగ్ చేస్తున్న సోషల్ మీడియా వారిపై చర్యలు తీసుకుంటాము.. మహిళ రక్షణ కోసం రానున్న రోజుల్లో పటిష్టమైన చట్టాలు రాబోతున్నాయి.. సోషల్ మీడియా ఎ÷-లాట్ ఫామ్‌లు.. శృతి మించితే చర్యలు తప్పవు.. విద్యార్థులు మానసిక ఒత్తిడి నుంచి బయట పడాలి..' అని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ వ్యాఖ్యానించారు.ర్యాంకుల వేటలో ప్రాణాలు తీసుకోవద్దని.. కుటుంబ సభ్యులు సహకరిస్తేనే మహిళలు మరింతగా రాణిస్తారని మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద చెప్పారు. 'మహిళ కమిషన్ తరపున మహిళలను ఎలా గౌరవించాలి అనే దానిపై అవగాహన కార్యక్రమాలు చేపడతాము.. హాస్టళ్లలో యువతుల ఆత్మహత్యలు, వసతులు, స్పై కెమెరాలు, ఇతర అంశాలపై దృష్టి పెట్టాము.. మహిళ కమిషన్ మాత్రమే కాదు అందరూ హాస్టళ్ల వ్యవహారంలో బాధ్యతాయుతంగా ఉండాలి.. మహిళలకు ఎలాంటి సమస్య ఉన్న ఏ సమయంలో నైనా కమిషన్ కు కాల్ చేస్తే స్పందిస్తాము.. ఈ ఏడు నెలల కాలంలో లివింగ్ రిలేషన్ సంబంధించిన కేసులు ఎక్కువగా కమిషన్ దృష్టికి వస్తున్నాయి.. డొమెస్టిక్ వయిలెన్స్ కేసులు ఎక్కువ వస్తున్నాయి..' అని ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారద తెలిపారు. ఇదిలావుంటే మహిళా కమిషన్ ఛైర్‌పర్సన్ నేరెళ్ల శారదను సింగర్ కల్పన కలిసారు.. తాను నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్య యత్నం చేసుకున్నానంటూ.. కొన్ని యూట్యూబ్ ఛానల్‌లు తన ప్రైవేట్ వీడియోలతో ట్రోల్ చేస్తున్నారని ఫిర్యాదు చేసారు. వారిపై చర్యలు తీసుకోవాలని కల్పన డిమాండ్ చేసారు. అధిక మోతాదులో నిద్ర మాత్రలు వేసుకొని అపస్మారక స్థితిలోకి వెళ్లిన గాయని కల్పన కోలుకున్న విషయం తెలిసిందే. తన భర్తపై మీడియాలో తప్పుడు ప్రచారం జరుగుతోందని దాన్ని ఆపేయాలని విజ్ఞప్తి చేస్తూ ఓ వీడియో విడుదల చేసింది. ఒత్తిడి కారణంగా నిద్ర పట్టలేదని అందుకే టా÷-లబెట్స్ వేసుకున్నట్లు తెలిపింది. 'మీడియాలో మా కుటుంబంపై తప్పుడు ప్రచారం జరుగుతోంది. దాని గురించి అందరికీ వివరణ ఇవ్వాలనుకుంటున్నా. నేను నా భర్త, కుమార్తె సంతోషంగా జీవిస్తున్నాం. నేను 45 సంవత్సరాల వయసులో పీహెచ్‌డీ, ఎల్ఎల్‌బీ చేస్తున్నాను. నా భర్త సహకారం వల్లే ఇవన్నీ చేయగలుగుతున్నా. ఆయనతో నాకు ఎలాంటి మనస్పర్థలు లేవు. మా కుటుంబం చాలా అన్యోన్యం గా ఉంది. వృత్తిపరమైన ఒత్తిడి కారణంగా నిద్ర పట్టడం లేదు. దానికోసం చికిత్స తీసుకుంటున్నాను. వైద్యులు సూచించిన ప్రిస్క్రిప్షన్ లో టా÷-లబెట్స్ ఓవర్ డోస్ తీసుకున్నాను. అందువల్లే స్పృహ తప్పి పడిపోయాను. నా భర్త సరైన సమయంలో స్పందించడం, కాలనీవాసుల, పోలీసుల సహాయం వల్ల నేను మీ ముందు ఉన్నాను. త్వరలోనే మళ్లీ నా పాటలతో మిమ్మల్ని అలరిస్తాను. ఆయన సహకారం వల్లే నచ్చిన రంగాల్లో రాణిస్తున్నాను. నా జీవితానికి బెస్ట్ గిఫ్ట్ నా భర్త. నా ఆరోగ్యం గురించి వాకబు చేసిన అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు' అంటూ వీడియో విడుదల చేసింది.

# హామీల్లో కోతలు.. రైతులపై వంచన

# ఒక్కటే రేవంత్‌కు తెలుసు

## మహిళలకు రూ. 2500 ఇస్తానని ఇప్పటికీ అతీగతీ లేదు : హరీశ్‌రావు



**హైదరాబాద్, మార్చి 8 :** మహిళలను కోటీశ్వరులను చేస్తామని చెప్పి కోతలు కోసిన రేవంత్ రెడ్డి.. ఏడాదిన్నర పాలనలో మహిళలను చేసింది ఎడతెగని వంచనే అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో మహిళలు కోటీశ్వరులు కాదు.. అప్పులపాలయ్యే పరిస్థితి వచ్చిందని మండిపడ్డారు. ఇందిరమ్మ రాజ్యంలో మహిళలకు మిగిలింది ఎడతెగని వేదనే. మహిళలను కోటీశ్వరులను కాదు, కనీసం లక్షాదికారులుగా చెయ్యని చేతగాని సర్కారు మీది అని హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఏడాదిన్నర పాలనలో మహిళలకు ఏం చేసారని నేడు వేడుకలు నిర్వహిస్తున్నారు అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. ఏటా 20వేల కోట్ల చొప్పున ఐదేళ్లలో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇస్తామని ఎన్నికల సమయంలో ఊదరగొట్టారు. చేసింది గోరంత, చెప్పుకునేది కొండంత అన్నట్లుంది కాంగ్రెస్ తీరు. డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇచ్చిన సమాధానం ప్రకారం, సుమారు రూ. 5 వేల కోట్ల వడ్డీ లేని రుణాల బకాయి ఉంది. బకాయిలే చెల్లించని కాంగ్రెస్ ప్రభుత్వం, ఐదేళ్లలో లక్ష కోట్ల రుణాలు ఎలా ఇస్తుంది? కాంగ్రెస్ ప్రభుత్వ తీరు వల్ల మహిళలు కోటీశ్వరులు కాదు, అప్పుల పాలయ్యే పరిస్థితి వచ్చిందని హరీశ్‌రావు విమర్శించారు. 'మహిళలకు ప్రతి నెలా రూ. 2500' ఇస్తామని ఆరు గ్యారెంటీల్లో మొట్ట మొదటి హామీగా చెప్పి ఏడాదిన్నరగా అమలు చేయని రేవంత్ సర్కారు, ఈరోజు ఇందిరా మహిళా శక్తి పేరిట వేడుకలు నిర్వహించడం సిగ్గుచేటు. మహాలక్ష్మి పథకం కింద రాష్ట్రంలోని ప్రతి మహిళకు బకాయి పడ్డ రూ. 37,500 ఎప్పుడు చెల్లిస్తారు? రేవంత్ రెడ్డి మాటలు కోటలు దాటితే, చేతలు మాత్రం గడప దాటవు అని మరోసారి నిరూపితమైంది. గ్యారెంటీలు, 420 హామీలు అని అన్ని వర్గాల ప్రజలను మోసం చేసినట్లే రేవంతు సర్కారు, మహిళలను దారుణంగా వంచించింది. ఇచ్చిన హామీలు అమలు చేయకపోగా, కేసీఆర్ గారు మహిళా సంక్షేమం, సాధికారత, స్వయం సమృద్ధి కోసం ప్రారంభించిన పథకాలకు మంగళం పాడారు అని హరీశ్‌రావు విమర్శించారు. ఇందిరమ్మ రాజ్యంలో కేసీఆర్ కిట్టు బంద్ అయ్యింది. కేసీఆర్ న్యూట్రీషన్ కిట్ బంద్ అయ్యింది. బతుకమ్మ చీరెలు బంద్ అయినయి. ఆరోగ్య లక్ష్మి బంద్ అయ్యింది. ఆరోగ్య మహిళ బంద్ అయ్యింది. పింఛన్ల పెంపు బంద్ అయ్యింది. కడుపు కోతలు మల్లా పెరిగినయి. పెరిగిన క్రైం రేటుతో ఆడబిడ్డలకు భద్రత కరువైంది. నోటిఫికేషన్లు రాక, యువతుల ఉద్యోగ కలల సాకారం ప్రశ్నార్థకమైంది. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పినవి అమలు చేయకుండా ఇన్నాళ్లూ కాలం వెల్లదీసారు. ఇప్పుడమో అన్నీ చేసినట్లు, మహిళలను కోటీశ్వరులను చేసినట్లు కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకుంటున్నారు. ఎన్నికలకు ముందు అరచేతిలో వైకుంఠం, అధికారంలోకి వచ్చాక అబద్దాలు ప్రచారం చేసుకుంటం అన్నట్లుంది కాంగ్రెస్ వైఖరి అని హరీశ్‌రావు మండిపడ్డారు. మీ అభయహస్తం మేనిఫెస్టోలో చెప్పి, ఏడాదిన్నరగా మాట తప్పిన హామీలను గుర్తు చేస్తున్నాను. మహాలక్ష్మి కింద ప్రతి మహిళకు నెలకు రూ. 2500. ఇప్పటికీ అమలు లేదు. సంవత్సరానికి 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలు ఇస్తమన్నరు. అతీగతీ లేదు. 18 ఏళ్లు పైబడి, చదువుకునే ప్రతీ యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్ ఇస్తమన్నరు. ఊసే లేదు. ఆడబిడ్డ పెళ్లికి లక్ష ఆర్థిక సాయంతో పాటు, తులం బంగారం ఇస్తామన్నరు. జాడే లేదు. మహిళా పారిశ్రామికవేత్తల కోసం నైపుణ్య శిక్షణా కేంద్రంతో పాటు, ప్రత్యేక నిధి ఏర్పాటు చేస్తమన్నరు. పత్తాలేదు. డ్వాక్రా సంఘాలకు పక్కా భవనాలు నిర్మిస్తం అన్నరు. ప్రస్తావన లేదు. పుట్టిన ప్రతి ఆడ బిడ్డకు ఆర్థిక సాయంతో కూడిన 'బంగారు తల్లి' పథకాన్ని పునరుద్దరిస్తం అన్నరు. పథకమే లేదు. అంగన్‌వాడీ టీచర్లకు నెలసరి వేతనం 18,000 లకు పెంచుతూ, ఇపిఎఫ్ పరిధిలోకి తెచ్చి ఉద్యోగ భద్రత కల్పిస్తం అన్నరు. ఆలోచనే లేదు. ఆశా వర్కర్లకు తక్షణమే వేతనాలు పెంచుతం అన్నరు. సోయి లేదు. ఇందులో ఒక్క హామీని అమలు చేయకుండా, నేడు వేడుకలు జరుపుకోవడం నవ్విపోదురు గాక నాకేంటి సిగ్గు అన్నట్లుందని హరీశ్‌రావు నిప్పులు చెరిగారు.

# ఎంపీల సమావేశంలో

# కీలక నిర్ణయాలు

## మొత్తం 28 అంశాలపై చర్చించి..ప్రతిపాదనలు

**హైదరాబాద్, మార్చి 8:** ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన ప్రజాభవన్‌లో జరిగిన తెలంగాణ ఎంపీల సమావేశంలో కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కేంద్రం నుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పలు హామీలపై చర్చించిన ఎంపీలు .. కేంద్రానికి పంపేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. మొత్తం 28 అంశాలపై చర్చించి ప్రతిపాదనలు రూపొందించారు. మెట్రో రెండో దశ, మూసీ రివర్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం సహా పలు ప్రధాన అంశాలను అందులో పొందుపర్చారు. వీటికి కేంద్రం అనుమతులు, నిధులు మంజూరు చేసేలా తెలంగాణ ఎంపీలు పావులు కదపనున్నారు. ఈ సమావేశానికి ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ సహా కాంగ్రెస్ ఎంపీలు కాగా.. బీఆర్ఎస్, బీజేపీ ఎంపీలు మాత్రం గైర్హాజరయ్యారు. సమావేశానికి రావాలని కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌ను డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రత్యేకంగా ఆహ్వానించినప్పటికీ ముందే ఖరారైన షెడ్యూల్ కారణంగా వారిద్దరూ హాజరు కాలేదు. ప్రాంతీయ రింగ్ రోడ్డుకు ఆమోదం, ఓఆర్ఆర్ నుంచి ఆర్ఆర్ఆర్ వరకూ రేడియల్ రోడ్ల అభివృద్ధి. మెట్రో రెండో దశ, మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి ప్రాజెక్ట్, బేపు ఘాట్‌ను గాంధీ సరోవర్‌గా అభివృద్ధి చేయడం. గోదావరి-మూసీ నది లింక్ ప్రాజెక్ట్, హైదరాబాద్ కోసం మురుగునీటి పారుదల మాస్టర్ ప్లాన్. వరంగల్ భూగర్భ డ్రైనేజీ ప్రణాళిక, బందర్ పోర్టు నుంచి హైదరాబాద్ సమీపంలోని డ్రై పోర్టు వరకూ గ్రీన్‌ఫీల్డ్ హైవే. ఎస్‌సీసీఎల్ కోసం బొగ్గు బ్లాకుల కేటాయింపు, సెమీకండక్టర్ మిషన్, ఐపీఎస్ కేడర్ సమీక్ష.పీఎస్‌డీఎఫ్ కింద పథకాల మంజూరు, పీఎం కుసుమ్-ఏ, బీ, సీ కింద కేటాయింపు. తాడిచెర్ల బొగ్గు బ్లాక్-మైనింగ్ లీజు, వివిధ కార్పొరేషన్లు/ఎస్‌పీవీల రుణ పునర్నిర్మాణం. వర్తించే ఇంటర్‌తోకి చెల్లించాల్సిన మొత్తాన్ని తిరిగి చెల్లించమని విజ్ఞప్తి. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టం కిందకి చెల్లించాల్సిన గ్రాంట్ విడుదల కోసం అభ్యర్థన. 2014-15 ఆర్థిక సంవత్సరానికి సీఎస్ఎస్ నిధుల విడుదలలో లోపాన్ని సరిదిద్దమని అభ్యర్థన. ఏపీబిల్డింగ్, ఇతర కార్మికుల సంక్షేమ బోర్డు, కార్మిక సంక్షేమ నిధిలో తెలంగాణకు వాటా కోసం నిధులను బదిలీ చేయాలని అభ్యర్థన. ఏపీ పవర్ కార్పొరేషన్ నుంచి రావాల్సిన మొత్తానికి సంబంధించి జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి. తెలంగాణలో విమానాశ్రయాల అభివృద్ధి, రాష్ట్రంలో రైళ్ల కనెక్టివిటీ పెంచాలని విజ్ఞప్తి. ఖమ్మంలో ఇంటిగ్రేటెడ్ స్టీల్ ప్లాంట్, వెనకబడిన ప్రాంతాలలో రోడ్డు కనెక్టివిటీని మెరుగుపరచడం. పీఎం మిత్రా పార్క్ పథకం కింద కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు. అన్‌కవర్డ్ జిల్లాల్లో జవహర్ నవోదయ విద్యాలయాల ఏర్పాటు తదితర నిర్ణయాలు తీసుకున్నారు.

# విభజన చట్టం మేరకు సీట్లు పెంచాల్సిందే

- పదేళ్లయినా నేటికీ అమలు కాని నియోజకవర్గాల పెంపు
- డీలిమిటేషన్‌తో న్యాయం జరుగుతుందా అన్న అనుమానం

**న్యూఢిల్లీ, మార్చి 8:** ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం–2014 ప్రకారం.. ఏపీ శాసనసభ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణ అసెంబ్లీ స్థానాలను 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. ఈ మేరకు అప్పటి మన్మోహన్ సింగ్ ప్రభుత్వం హామీ కూడా ఇచ్చింది. అయితే విభజన హామీలన్నీ గాలికి పోయాయి.ఈ క్రమంలో ఇప్పుడు నియోజకవర్గాల పునర్విభజన కమిషన్ విభజన చట్టాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉన్నది. నియోజకవర్గాల పునర్విభజన సమగ్రంగా జరగాలంటే జనాభాతో పాటు అభివృద్ధి సూచికలు, ప్రాంతాల సరిహద్దులను కూడా తప్పనిసరిగా పరిగణనలోకి తీసుకోవాలి. నియోజక వర్గాల పునర్విభజన చేస్తే అన్ని ప్రాంతాలు, వర్గాల అభిప్రాయాలు తీసుకుంటే మంచిది. అయితే జనాభా ప్రాతిపదికన సీట్లు కేటాయిస్తే తమకు అన్యాయం జరుగుతుందని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతు న్నాయి. 1973లో వివిధ రాష్ట్రాలకు ఏ నిష్పత్తి ప్రకారం సీట్లను కేటాయించారో ఆ విధంగానే ఇప్పుడు కూడా అలాంటి నియమాలు, నిబంధనలను పాటించాలని కోరుకుంటున్నాయి. ఒకవేళ లోక్‌సభ సీట్లు పెంచాల్సివచ్చినా అదే నిష్పత్తితో అన్ని రాష్ట్రాలకు సమంగా వర్తింప చేయాలని కూడా అంటున్నాయి. జనగణన పూర్తయిన వెంటనే నియోజకవర్గాల పునర్విభజన పక్రియను చేపట్టాలి. లోక్‌సభ, శాసనసభల



సీట్లకు సంబంధించి గ్రామీణ, నగర ప్రాంతాలను దృష్టిలో పెట్టుకోవాలి. నియోజకవర్గాల పునర్విభజన జరిగి, అందరికీ సమాన ప్రాతినిధ్యం కల్పించాలని సూచిస్తున్నాయి. అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కేంద్రంలోని మోదీ సర్కార్ జాతీయ, ప్రాంతీయ పార్టీలతో సమాలోచనలు జరిపి వారి అభిప్రాయాలు కూడా తీసుకుంటే మంచిది. 1951 జనగణన లెక్కల ఆధారంగా మొదటిసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. దేశంలో ఎన్నికల వ్యవస్థకు స్పష్టమైన రూపం తీసుకొచ్చేందుకుగాను మొదటి విడత కసరత్తు జరిగింది. ఆ తర్వాత 1961 జనగణన లెక్కల ఆధారంగా రెండోసారి డీలిమిటేషన్ పక్రియ జరిగింది. తద్వారా స్వాతంత్ర్యానంతరం మొదటి దశాబ్దంలో పెరిగిన జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాలకు మరింత కచ్చితమైన రూపం తీసుకొచ్చారు. రెండో విడత నియోజకవర్గాల పునర్విభజన ద్వారా లోక్‌సభ స్థానాలను 494 నుంచి 522కు పెంచారు. అలాగే దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల శాసనసభల స్థానాలను 3,771గా నిర్ణయించారు. ఆ తర్వాత 1971 జనగణన ఆధారంగా 1973లో మూడో విడత నియోజకవర్గాల పునర్విభజన చేపట్టారు. ఈసారి లోక్‌సభ స్థానాలను 522 నుంచి 543కి పెంచి, అసెంబ్లీల స్థానాలను 3771 నుంచి 3,997గా ఖరారు చేశారు. అంతేకాకుండా 2001 వరకు లోక్‌సభ స్థానాలను యథాతథంగా ఉంచాలని 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేశారు. మళ్లీ మూడు దశాబ్దాల తర్వాత 2001 జనాభా లెక్కల ఆధారంగా 2002 డీలిమిటేషన్ చట్టాన్ని తీసుకొచ్చారు. కానీ, లోక్‌సభ స్థానాల సరిహద్దులను మాత్రమే మార్చి, సీట్ల సంఖ్యను మాత్రం యథాతథంగా కొనసాగించారు. అంతేకాదు, 2026 వరకు డీలిమిటేషన్ పక్రియ చేపట్టకూడదని కూడా నిర్ణయించారు. కొత్త రాష్ట్రాలు ఏర్పడినందున అసెంబ్లీ స్థానాలను మాత్రం 4,123కి పెంచారు. అలాగే 1971 జనగణన ఆధారంగా చేపట్టిన పునర్విభజనతో నిర్ణయించిన లోక్‌సభ సీట్ల సంఖ్య 2026 తర్వాత మొదటిసారి జరిగే జనగణన వరకు యథాతథంగా ఉండాలని 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నిర్ణయించారు. ఇప్పుడు జనాభా ఆధారంగా లోక్‌సభ సీట్లు పెంచితే దక్షిణాది రాష్ట్రాల్లో తక్కువ సంఖ్యలో, ఉత్తరాది రాష్ట్రాల్లో ఎక్కువ సంఖ్యలో సీట్లు పెరిగే అవకాశం ఉన్నది. 2026లో జరిగే నియోజకవర్గాల పునర్విభజనలో ఈ అంశం వివాదాస్పదంగా మారే సూచనలూ కన్పిస్తున్నాయి. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన అనేక మంది రాజకీయ నాయకులు ఈ అంశంపై గళమెత్తుతున్నారు. 1973లో జరిగిన పునర్విభజన తరహాలోనే రాష్ట్రాలకు లోక్‌సభ సీట్ల సంఖ్యను కేటాయించాలని వారు వాదిస్తున్నారు.



# పార్లమెంటులో రచ్చ కానున్న డీలిమిటేషన్!

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల రెండో సెషన్ సోమవారం నుంచి జరుగనున్నది. ఈ సమావేశంలోనే పలు కీలక అంశాలు చర్చకు రానున్నాయి. ఇప్పటికే పలు అంశాలపై విపక్షాలు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వాటిని పార్లమెంట్ వేదికగా చర్చకు పట్టుబట్టే అవకాశం ఉంది. ప్రధానంగా జనగణన, అందులోనే కులగణన చేపట్టాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. జనగణన చేపట్టేందుకు ఇప్పటికే అధికార బిజెపి సానుకూల సంకేతాలు ఇచ్చింది. అయితే కులగణకు మాత్రం ససేమిరా అంటోంది. దేశంలో కులచిచ్చు రగల్చడం సరికాదని బిజెపి వాదిస్తోంది. నిజానికి ఇప్పుడున్న కాలంలో ఇంకా కులాల కుంపట్లు పట్టుకుని వేలాడుతా మంటే కుదరదు. తెలంగాణ, బీహార్‌లో కులగణన చేసినా పెద్దగా ఒరిగిందేమీ లేదు. కులాల ఓట్లను పొందేందుకు కాంగ్రెస్ ఆడుతున్న డ్రామా తప్ప మరోటి కాదు. మరో ముఖ్య విషయం నియోజకవర్గాల పునర్విభజన అంశం. దీనిపై స్పష్టత రావాల్సి ఉంది. .నాభా ఆధారంగా నియోజకవర్గాల గణన చేస్తే తాము నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు గగ్గోలు పెడుతున్నాయి. సీట్లు తగ్గవని అంటున్న బిజెపి..ఏ సీట్లు తగ్గవో స్పష్టంగా చెప్పడం లేదు. ఇప్పటికే తమిళనాడు సిఎం స్టాలిన్ దీనిపై యుద్ధం మొదలు పెట్టారు. దక్షిణాది రాష్ట్రాల సిఎంలకు లేఖలు రాసారు. తగ్గిన జనాభా కారణంగా నియోజకవర్గాల కుదింపు కుట్రలు జరుగు తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తాజాగా దానికి కొనసాగింపుగా తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా పల్లవి అందుకున్నారు. సీట్ల తగ్గింపు జరగదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అంటున్నారు. అయితే ఉత్తరాదితో పోలిస్తే దక్షిణాదిలో కూడా సీట్లు పెరుగుతాయా లేదా అన్నది బిజెపి స్పష్టం చేయడం లేదు. ఈ క్రమంలో సోమవారం నుంచి జరిగే పార్లమెంట్ సమావేశాల్లో ఇది విపక్షాలకు ప్రధాన ఎజెండా కానుంది. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన, మహిళా రిజర్వేషన్ల అమలు వంటివి రానున్న ఒకటి రెండు సంవత్సరాల్లో పూర్తి చేయాలని బిజెపి పట్టుదలగా ఉంది. ఆ తరవాత జమిలి ఎన్నికలకు వెళ్లేలా ప్రణాళిక సిద్ధం చేస్తున్నట్లు రాజకయీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ సమావేశాల్లోనే జమిలి ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంటారా లేదా అన్నది తేలాల్సి ఉంది. ఇప్పటికే జమిలి ఫీవర్ పట్టుకుంది. జమిలి ఎన్నికలు జరిపి తీరుతామన్న పట్టుదలలో మోడీ ప్రభుత్వం ఉంది. ఇది ప్రజాస్వామ్యానికి విఘాతం అని విపక్షాలు ఇప్పటికే వాదిస్తున్నాయి. ఎందుకంటే వారికి నిరంతర ఎన్నికల ప్రక్రియ ఉంటేనీ జీవితం గగడవదు. అయితే జమిలి ఎన్నికలతో వచ్చే నష్టం లేదు. తరచూ ఎన్నికల వల్ల దేశ ఖజానాకు బొక్క పడుతోంది. అలాగే రాజకీయ నాయకులు నిత్యం ఎన్నికలతో ఎంజాయ్ చేస్తున్నారు. దీంతో ప్రజా సమస్యలు ఎన్నికల గాలికి కొట్టుకు పోతున్నాయి. దేశాన్ని గాడిలో పెట్టాలంటే పలు కీలక నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంది. ఇవన్నీ మోడీ ప్రభుత్వం చేయగలుగుతుందా..అంతటి చిత్తశుద్ధి ఉందా అన్నది చూడాలి. ప్రధానంగా జమిలికి ముందే దేశ జనాభా గణన జరగాలి. దీంతోపాటే ఉమ్మడి పౌరస్మృతి అమల్లోకి తీసుకుని రావాలి. ఎవరెన్ని రకాలుగా ఒత్తిళ్లు తెచ్చినా, రాజకీయ పోరాటం చేసినా..దేశానికంతటికీ ఒకేదేశం, ఒకే చట్టం అమల్లోకి రావాలి. అలాగే ప్రధానంగా పెరుగుతున్న జనాభాను కట్టడి చేయాలి. ఇందులో కులమతాలకు తావులేకుండా చేయాలి. ఇవి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో నియోజకవర్గాల పునర్విభజన అంశంపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్నది. సాధారణంగా లోక్‌సభ, శాసనసభల నియోజక వర్గాల సంఖ్య జనాభా ప్రాతిపదికన నిర్ణయిస్తారు. దేశంలో భిన్నత్వాన్ని, ప్రజాస్వామిక స్ఫూర్తిని చాటేలా చట్టసభల్లో అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం లభించేలా సీట్ల కేటాయింపు ఉంటుంది. దేశ, రాష్ట్ర జనాభాను పరిగణనలోకి తీసుకొని లోక్‌సభ సీట్లసంఖ్యను నిర్ణయిస్తారు. కొత్తగా లెక్కించే జనాభా ఆధారంగా శాసనసభ,లోక్‌సభ సీట్లు పెరుగుతాయని రాజకీయవర్గాలు ఉత్కంఠగా ఎదురు చూస్తున్నాయి. సీట్లు పెరిగితే తమకు ప్రాతినిధ్యం పెరుగుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతున్నది. అయితే రాజకీయ పదవులను తగ్గించే పని కూడా చేపడితే మంచిది. రాష్ట్రాల్లో గవర్నర్ వ్యవస్థతో పాటు శాసనమండలులు కేవలం రాజకీయ పునరావాస కేంద్రాలుగా ఉన్నాయి. వీటిని శాశ్వతంగా ఎత్తేస్తే మంచిది. కేంద్ర ప్రభుత్వం జనాభా లెక్కలకు మాత్రమే పరిమితం కాకుండా లోక్‌సభ, శాసనసభల సీట్ల సంఖ్యను కూడా పెంచాలని రాజకీయ పార్టీలు కోరుకుంటున్నాయి. ఎందుకంటే ఎన్ని సీట్లు పెంచితే అన్ని విధాలుగా లబ్ది పొందేది కేవలం రాకజీయ పార్టీలు మాత్రమే. దేశంలో లోక్‌సభ సీట్లను పెంచితే మాత్రం దేశ రాజకీయ ముఖచిత్రమే మారిపోతుంది. అందుకే దేశ ప్రజల దృష్టి 2025లో జరగనున్న జనాభా లెక్కలపై పడింది. ఇకపోతే చట్టసభల్లో మహిళలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్టాన్ని ఆమోదించారు. దీనికి జనాభగణను లింక్ చేశారు. మహిళా రిజర్వేషన్ బిల్లు అమలు విషయంలో జనగణన కీలకంగా ఉంది. 2023లో ఈ బిల్లు 106వ రాజ్యాంగ సవరణ ద్వారా చట్టంగా మారింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో మహిళా రిజర్వేషన్ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టిన కేంద్ర ప్రభుత్వం జనగణన పూర్తయిన వెంటనే దాన్ని అమల్లోకి తీసుకుని వస్తామని హామీ ఇచ్చింది. ఆ మేరకు చట్టంలో కూడా పొందుపరిచింది. అందుకే, ఇప్పుడు మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రావాలంటే కచ్చితంగా జనగణన జరిగితీరాలి. అప్పుడే మహిళల దశాబ్దాల కల సాకారమవుతుంది. చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు దక్కుతాయి. మహిళా రిజర్వేషన్ల ద్వారా దేశంలోని విభిన్న ప్రాంతాలకు చెందిన మహిళలు చట్టసభల్లోకి ప్రవేశించేం దుకు ఉన్న ఆటంకాలు తొలగిపోతాయి.

# సమస్యలపై చర్చిద్దాం ఢిల్లీకి రండి

**అక్కడ అఖిలపక్షం పెడితే తేలుస్తాం**

**కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి రఘునందన్ సవాల్**



**హైదరాబాద్, మార్చి 8:** ఎంపీల మీటింగ్‌కి బీజేపీ ఒక్కటే కాదు ఏ పార్టీ హాజరు కాలేదని బీజేపీ ఎంపీ రఘునందన్ రావు అన్నారు. రాష్ట్ర ప్రజల హక్కుల కోసం, వాట కోసం కొట్లాడేది బీజేపీ తప్ప ఎవరు లేరన్నారు. మమ అనిపించుకునేందుకే సమావేశం నిరహించారని చెప్పారు.. ఢిల్లీ వేదికగా చర్చ చేద్దాం.. 28 అంశాల్లో ఏవేవి పెండింగ్ లో ఉన్నాయో చర్చ చేద్దాం.. ఢిల్లీలో పెట్టండి మీటింగ్ అని రఘునందన్ సవాల్ విసిరారు. అభివృద్ధికి తాము కట్టుబడి ఉన్నామని.. రండి ఢిల్లీకి చర్చ చేద్దాం, రేపు పార్లమెంట్ సమావేశాలు ఉన్నాయి చర్చా చేద్దామన్నారు. ఇచ్చిన హామీలపై అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలని చెప్పారు. కేంద్రం ఏం ఇచ్చిందని చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం వల్లే ఎమ్మెల్సీ ఓడిందని విమర్శించారు.. ఓడినా గెలిచిన ఈ ప్రభుత్వం కి వచ్చిన నష్టం ఏమి లేదని అన్నావు. మేము కష్టపడ్డాం కాబట్టి ఎమ్మెల్సీలో రెండు స్థానాల్లో గెలిచాం. ఆడలేక బీజేపీ– బీఆర్ఎస్ ఒక్కటే అని ప్రచారం చేస్తున్నారు. రెండు చోట్ల పెట్టేందుకు కాంగ్రెస్ కు అభ్యర్థులే దొరకలేదు. ఒవైసీకి దమ్ముంటే 16 పార్లమెంట్ నియోజక వర్గాల అభివృద్ధితో పోటీ పడాలి. ఒవైసీ వల్లే ఓల్డ్ సిటీలో చెదలు పట్టింది. ఒవైసీ కి దమ్ముంటే తన పార్లమెంట్ అభివృద్ధిపై చర్చకు రావాలి. స్టాలిన్ అరుస్తున్నారు కాబట్టి రేవంత్ రెడ్డి అరుస్తున్నారు. వచ్చే ఏడాది ఎన్నికలు ఉన్నాయి కాబట్టి స్టాలిన్ అరిస్తే ఓ లెక్కుంది. రేవంత్ రెడ్డి ఎందుకు అరుస్తున్నారు. 1977 సేన్సెస్ తీసుకొని డీలిమిటిషన్ చేయాలని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. రేవంత్ రెడ్డి ఢిల్లీలో లేరు, స్టేట్ లో ఉంటారో లేరో తేల్చుకోవాలి? ఎప్పుడు రేవంత్ పదవి పోతుందో తెలియదు. స్టాలిన్ ను , అయన కొడుకుని కనమనండి పిల్లల్ని ముందు..' అని బీజేపీ ఎంపీ రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు.

# వాతావరణంలో భిన్నమార్పులు

**మార్చిలో చలితీవ్రత.. మంటలు పెట్టుకొని ఉపశమనం**

**యాదాద్రి భువనగిరి, మార్చి 8:** యాదాద్రి భువనగిరి జిల్లా రాజాపేట మండల కేంద్రంతో పాటు గ్రామాల్లోని ప్రజలు చలితో వణికిపోతున్నారు. ఉదయం, రాత్రి చలి వనికిస్తుండడంతో మంటలు కాగుతూ కనిపిస్తున్నారు. గత వారం రోజులుగా వాతావరణ మార్పులతో ఉష్ణోగ్రత తగ్గిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. దీంతో రాత్రి వేళలో ఇంటా బయట తిరగడానికి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో ఉష్ణోగ్రతలు పడిపోయి. గ్రామాల్లో ఉదయం 8,9 గంటల వరకు చలి తీవ్రతకు ఇబ్బంది పడుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చిరు వ్యాపారుల చలికి ద్విచక్ర వాహనాలపై వెళ్లాలంటేనే జంకుతున్నారు. ఎండాకాలంలో సైతం చలి మంటలకు కాచుకుంటూ ఉపశమనం పొందుతున్నారు. సాధారణంగా సెప్టెంబర్ నుంచి జనవరి నెలల మధ్య మంచు కురుస్తూ ఉంటుంది. సంక్రాంతి తర్వాత వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటాయి. కానీ దీనికి భిన్నంగా మార్చి నెలలోనూ కొన్ని ప్రాంతాల్లో మంచు దుప్పటి కప్పేస్తున్నది. శనివారం ఉదయం సూర్యాపేట జిల్లా చివ్వేంల మండల కేంద్ర శివారుతోపాటు, బీబీగూడెం, అక్కలదేవి గూడెం, సూర్యాపేట–ఖమ్మం రహదారి, హైదరాబాద్–ఖమ్మం రహదారిపై దట్టంగా మంచు కమ్మేసింది. రోడ్డుపై ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించకపోవడంతో వాహనదారులకు ఇక్కట్లు తప్పలేదు. ఉదయం 8 గంటలు అయినా మంచు దుప్పటి వదలకపోవడంతో ఇదెక్కడి కాలమని, ఒక్కరోజులో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటుండటంతో ప్రజలు ఆశ్చర్యం వ్యక్తంచేస్తున్నారు. కాగా, రాష్ట్రంలో విచిత్ర వాతావరణం నెలకొన్నది. ఉదయం 11 గంటల వరకు, సాయంత్రం 4 గంటల తర్వాత చలిగాలులు వీస్తున్నాయి. 11 నుంచి సాయంత్రం 4 గంటల మధ్య అధిక ఉష్ణోగ్రతలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి.

# హంపిలో దారుణం

**విదేశీ టూరిస్ట్‌పై గ్యాంగ్ రేప్ ● దుండగుల కోసం పోలీసుల గాలింపు**

**బెంగళూరు, మార్చి 8 :** భారత్ సందర్శనకు వస్తున్న టూరిస్ట్‌లు మన అతిథులు.. వారిని గౌరవించాలనే విచక్షణ మరిచి కొందరు దుండగులు దాడులకు దిగుతున్నారు. దబ్బులు వసూలు చేయడం, గొడవలు పెట్టుకోవడమే కాకుండా చివరికి అత్యాచారం చేసేవరకు తెగిస్తున్నారు. తాజాగా కర్ణాటకలో జరిగిన గ్యాంగ్ రేప్ సంచలనం సృష్టించింది. కర్ణాటకలో ఇజ్రాయెల్ టూరిస్ట్(27) తో పాటు ఆమె అద్దెకు ఉంటున్న ఇంటి ఓనర్(29)ను గ్యాంగ్ రేప్ చేశారు దుండగులు. గురువారం రాత్రి కర్ణాటకలోని హంపీలో ఈ దారుణ ఘటన జరిగింది. వీళ్లతో పాటు వచ్చిన ముగ్గురు పురుషులపై కూడా దాడులు చేసి పక్కనే ఉన్న కాలువలో పడేశారు. పోలీసులు చెప్పిన వివరాల ప్రకారం.. గురువారం రాత్రి 11.30 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. హంపీకి 4 కిలోమీటర్ల దూరంలో పర్యాటకులు ఎక్కువగా వస్తుండే సనాపూర్ చెరువు దగ్గర ఈ ఘటన జరిగింది. ఇజ్రాయెల్ మహిళా టూరిస్ట్‌తో పాటు ఒడిషా, మహారాష్ట్ర, అమెరికాకు చెందిన ముగ్గురు పురుష పర్యాటకులపై దుండగులు దాడులు చేశారు. బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు పెట్రోల్ బంక్‌కు ఎటు వెళ్లాలని టూరిస్టులను అడిగారు. ఈ దగ్గరల్లో బంక్ లేదని చెప్పడంతో.. పెట్రోల్‌కు డబ్బులు ఇవ్వాలని అడిగారు. 20 రూపాయలు ఇవ్వడంతో ఎక్కువ మొత్తంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. అడ్డొచ్చిన పురుష టూరిస్ట్‌లను కొట్టి కాలువలో పడేశారు. ఆ తర్వాత ఇజ్రాయెల్ టూరిస్ట్‌తో పాటు ఇంటి ఓనర్‌ను గ్యాంగ్ రేప్ చేశారు. శుక్రవారం



ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. టూరిస్టులు చెప్పిన వివరాల ప్రకారం దుండగులు స్థానికులు. కన్నడం, తెలుగు మాట్లాడుతున్నారు..' అని సీనియర్ పోలీసు అధికారి లోకేశ్ కుమార్ తెలిపారు. కాలువలో పడిన టూరిస్టులలో ఇద్దరు కాసేపటికి బయటికి రాగలిగారు. కానీ అందులో ఒకరు మాత్రం రాలేకపోయాడు. శుక్రవారం ఉదయం పోలీసులు కాలువలోనే ఉండిపోయిన టూరిస్ట్ బాడీని వెలికి తీశారు. టూరిస్టులందరికీ ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నారు. పర్యటన కోసం వచ్చిన అతిథులపై ఇంతటి దారుణానికి ఒడిగట్టిన దుండగుల కోసం వెదుకుతున్నారు. పోలీసులు. స్పెషల్ డాగ్ స్క్వాడ్ లను రంగంలోకి దించారు. మరో టీం అనుమానితులను విచారించే పనిలో ఉంది. ప్రభుత్వం కూడా ఈ ఘటనను సీరియస్ గా తీసుకుంది. రాష్ట్ర, దేశ పరువు తీసేలా వ్యవహరించిన దుండగులను కఠినంగా శిక్షించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసింది.

# హోలీ రోజే తొలి చంద్రగ్రహణం

**భారత్‌పై ప్రభావం లేదంటున్న పండితులు**

**తిరుమల, మార్చి 8 :** ఈ ఏడాది తొలి చంద్రగ్రహణం హోలీ రోజు ఏర్పడుతుంది. జ్యోతిష్యం ప్రకారం ఈ గ్రహణం ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదని జ్యోతిష్యులు అంటున్నారు.. 2025లో తొలిసారి మార్చి14న హోలీ పండుగ రోజే సంపూర్ణ చంద్ర గ్రహణం ఏర్పడుతుంది. భారత కాలమానం ప్రకారం ఈ చంద్రగ్రహణం అనేది ఉదయం 9 గంటల 27 నిమిషాలకు ప్రారంభమై, ఉదయం 11 గంటల 56 నిమిషాలకు సంపూర్ణ చంద్రగ్రహణం ఏర్పడుతుంది. మధ్యాహ్నం 3:29 వరకు ఈ గ్రహణం ఉంటుంది. అయితే చాలా మందిలో హోలీ పండుగ రోజే చంద్రగ్రహణం ఏర్పడుతుండటంతో పండగ జరుపుకోవడంపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. కానీ, భారత దేశంపై ఈ చంద్రగ్రహణ ప్రభావం ఉండదంటున్నారు పండితులు. గ్రహణం పగటి సమయంలో ఏర్పడుతుండటంతో, దీని ప్రభావం భారతదేశంపై ఏమాత్రం ఉండదంటున్నారు. ఇది ఎక్కువగా ఉత్తర అమెరికా, పశ్చిమ ఆఫ్రికాలో కనిపిస్తుంది. కనుక ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్చి 13న హోలికా దహనం, మార్చి 14న హోలీ పండుగను జరుపుకోవచ్చని సూచిస్తున్నారు. అంతే కాకుండా గ్రహణం ప్రభావం మన దేశంపై ఉండకపోవడం వలన మేషం నుంచి మీన రాశి వరకు ఏ రాశి వారైనా సరే.. వారిపై ఎలాంటి ప్రభావం ఉండని కొందరు పండితులు చెబుతున్నారు.

## లోక్ అదాలత్లతో కేసుల సత్వర పరిష్కారానికి - రాజీయే రాజమార్గం

**జిల్లా జడ్జి బి ప్రతిమ.**




కరీంనగర్,జనతా న్యూస్: కోర్టు లలో పెండింగ్ కేసుల సంఖ్య తగ్గిం చేందుకు రాజీయే రాజమార్గమని దీని ద్వారా వారిపై కేసులు సత్వరంగా పరిష్కరించేందు కు లోక్ అదాలత్లతో మాత్రమే సాధ్యమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి బి ప్రతిమ తెలిపారు. జాతీయ, రాష్ట్ర న్యాయ సేవాధికర సంస్థ ఆదేశల మెరకు శనివారం జిల్లా కోర్టు ఆవరణలోని న్యాయ సేవా సదన్ భవన్ లో లోక్ అదాలత్ ప్రారంభ కార్యక్రమానికి హాజరై జడ్జి బి ప్రతిమ మాట్లాడుతు లోక్ అదాలత్లపై ప్రజల్లో అవగాహన పెరిగి అపోహలు తగ్గుతున్నాయని ప్రతి లోక్ అదాలత్లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారం అవుతున్నాయని తెలిపారు. ఈ లోక్ అదాలత్ విజయానికి సహకరించిన అందరికి జిల్లా జడ్జి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలి పారు. అడిషనల్ డీసీపీ విజయ్ కుమార్ మాట్లాడుతూ ఈ లోక్ అదాలత్లో పోలీసు అధికారులు ఎక్కువ సంఖ్యల కేసుల పరిష్కారా నికి కృషి చేశారని, పోలీసు అధికారులను ఆయన ఈ సందర్భంగా అభినందించారు. కరీంనగర్ రెవెన్యూ డివిజన్ ఆఫీసర్ మహేశ్వర్ మాట్లడుతూ లోక్ అదాలత్ ద్వారా కేసులు రాజీ పడడం వల్ల కక్షి దారులకు సమయం, డబ్బుల అదా అవుతాయని తెలిపారు. బార్ అసోసియేషన్ అద్యక్షుడు పీవీ రాజ్ కుమార్ మాట్లాడుతూ లోక్ అదాలత్లు సత్ఫలితాలను ఇస్తున్నాయని, వీటికి న్యాయవాదుల పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి వెంకటేష్ మాట్లాడుతూ లోక్ అదాలత్లలు, వాటి పని తీరు గూర్చి వివరిం చారు. అనంతరం జిల్లా జడ్జి మోటారు ప్రమాద పరిహారం కేసు పరి ష్కరించి లోక్అదాల్ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు సాధన, కుమార్, వివేక్, నీరజ, లక్ష్మీకుమారి, శ్రీలేఖ, మెజిస్ట్రేట్లు, ఇన్సూరెన్స్ కంపెనీల ప్రతినిధులు, బ్యాంక్ అధి కారులు, న్యాయవాదులు, కక్షిదారులు పాల్గొన్నారు.

## కోరుట్లలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



కోరుట్ల, జనతా న్యూస్ : మార్చి 8 అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్త్రీల బాధను స్త్రీలు మాత్రమే అర్థం చేసుకుంటారని అంటారు. అయితే అది నిజంగా స్త్రీ రాక్షసుడు. కానీ ఆడవారి మాట ఆడవారు అర్థం చేసుకోవాలని ఈరోజు అంతర్జాతీయ స్త్రీ మహిళా దినోత్సవం జరుపుకుంటారు ఈ దినోత్సవం ని సీ.ప్రభాకర్ స్మారక గ్రంథాలయం ఆవరణలో ఘనంగా స్త్రీలు మహిళా దినోత్సవం సందర్భంలో సిపిఐ కోరుట్ల పట్టణ అధ్యక్షురాలిని శాలువాతో సన్మానించారు ఆ తరువాత కేక్ కటింగ్ చేసుకొని అందరూ ఆత్మీయగా మహిళలు ఏకమై ఈ దినోత్సవాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కోరుట్ల పట్టణ మహిళ అధ్యక్షురాలు మచ్చ కవిత, సిపిఐ కోరుట్ల పట్టణ అధ్యక్షురాలు ఎన్నం.రాధ,సుతారి గంగమని, ముదిగొండ శిరీష,సాంబార్ సంతోష,సుతారి సప్న,గొపం అర్చన, రాస గీత,ఎం.సాయమ్మ, అంజమ్మ, ఎన్.రాధ,టి.స్వాతి,ఆర్.లక్ష్మి,ఎన్. లక్ష్మి, ఆర్.గీత,కె.సహజ, బి. రమ్య,కె.ప్రణీత, ఎస్.గంగు, కె.రమ,జి.రాధబాయ్,టి. రవళి,కే.వరలక్ష్మి,ఎస్.లక్ష్మి, బి.భవని డి.వనిత, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానించిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి



కోరుట్ల, జనతా న్యూస్ : జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండలం నాగునూరు గ్రామంలో మూడు రోజుల క్రితం రాజ్యాంగ నిర్మాత భారతరత్న బాబా సాహెబ్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని అవమానించిన నిందితుల పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును నమోదు చేసి ,అరెస్టు చేసి, రిమాండ్ కు తరలించాలని ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. శనివారం జిల్లాలోని కోరుట్ల పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండలు వేసి అవమానించిన నిందితులను ఇంతవరకు అరెస్టు చేయకపోవడం సరికాదన్నారు.ఇప్పటికైనా నిందితులను గుర్తించి వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షిస్తే ఇలాంటి సంఘటనలు జరగవని అన్నారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ రాష్ట్ర నాయకులు బలిజ రాజారెడ్డి, ఉయ్యాల నరసయ్య, డివిజన్ అధ్యక్షుడు ఉయ్యాల శోభన్ బద్ది మురళి, భూపెల్లి నగేష్, సిరికొండ రాములు, పొట్ట లక్ష్మణ్, బలిజ సంతోష్ కుమార్,సామల వేణుగోపాల్, తదితరులు ఉన్నారు.

# మహిళల ప్రగతితోనే సమాజ అభివృద్ధి

**బాలికలూ ఉన్నత చదువులు చదవాలి**

**బాధ్యతలను మర్చిపోవద్దు**

**ఏ రంగంలో ఉన్నా..**

**గౌరవం పెరిగేలా పనిచేయాలి**

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కలెక్టరేట్‌లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం**




కరీంనగర్,జనతా న్యూస్: మహిళలు ఉన్నత చదువులు చదివి, ఆర్థిక ప్రగతి సాధిస్తేనే సమాజం అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్ ఆడిటోరియంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మహిళలను ఉద్దేశించి మాట్లాడారు. మహిళలు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు నేరమని.. బాలురతో సమానంగా బాలికలను పెంచి ఉన్నత చదువులు చెప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. చదువుతోనే సమాజంలో గౌరవం, గుర్తింపు వస్తాయని.. ఎంత కష్టమైనా ఉన్నత చదువులు చదవాలని బాలికలకు సూచించారు. మహిళలు ఏ రంగంలో ఉన్న బాధ్యతలు మర్చిపోవద్దని.. అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలన్నారు. ఇంటి పనులు, ఉద్యోగ విధులతో సమన్వయం చేసుకుంటూ ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని పేర్కొన్నారు. ఉన్నత చదువులు, ఆర్థిక స్వేచ్ఛ మహిళల సొంతమైతే సాధికారత సాధ్యమవుతుందన్నారు. సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ ధనలక్ష్మి మాట్లాడుతూ పిల్లలకు ఎలాంటి ప్రవర్తన నేర్పుతున్నామన్నది తల్లిదండ్రుల పై ఆధారపడి ఉంటుందన్నారు.

మంచి, చెడు చెప్పి విచక్షణ కల్గిన పిల్లలుగా



తీర్చిదిద్దాలన్నారు. రాష్ట్ర చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శోభారాణి మాట్లాడుతూ.. ఎవరు వస్తారని ఎదురు చూడకుండా మనకు మనం ఎదగాలన్నారు. బాలికల హక్కులు, మహిళల కోసం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న చట్టాలను వివరించారు. ఈ సందర్భంగా కేకు కట్ చేసి కలెక్టర్ ను వివిధ శాఖల ఉన్నతాధికారులు సన్మానించారు. శ్రీనిధి రుణాల్లో పనితీరు కనబరిచినందుకు జమ్మికుంట, హుజురాబాద్ పట్టణ సమాఖ్య అధ్యక్షురాళ్లకు సర్టిఫికెట్, మెమోంటో అందించారు. ఈ సందర్భంగా బాలభవన్ చిన్నారులు , వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కరాటే విన్యాసాలు, యోగ ప్రదర్శనలు, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. అనంతరం వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులను కలెక్టర్ సన్మానించారు.

కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి,జిల్లా అదనపు వైద్యాధికారి సుజాత, మెప్మా పిడి వేణుమాధవ్, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ స్వరూప రాణి, సీడీపీఓలు అధికారులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అట్టహాసంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు



కరీంనగర్,జనతా న్యూస్: మహిళలు అభివృద్ధికి పునాది అని మరియు కుటుంబ సంక్షేమానికి నిర్వచనమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా|| వి. నరేందర్ రెడ్డి గారు స్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో విద్యా సంస్థల వారి ఆధ్వర్యంలో స్ఫూర్తిదాయకంగా నిర్వహించినటువంటి అల్ఫోర్స్ అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళలు కేవలం వంటగదికే పరిమితం కాకుండా నేడు సమాజంలో ఉన్నత లక్ష్యాలను చేదిస్తూ అత్యుత్తమంగా సమాజంలో విజయాలకు పర్యాయపదంగా మారుతున్నారని చెప్పారు. మహిళలు వారు కుటుంబాలను పోషించడమే కాకుండా సమాజంలో ఇతరులకు నైతిక విలువల పట్ల అవగాహన కల్పించి వాటిని పాటించే విధంగా ప్రోత్సాహాన్ని అందించాలని చెప్పారు. నేడు అనేక సందర్భాలలో మహిళలు అగ్రభాగాన నిలుస్తున్నారని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. మహిళలు అన్ని రంగాలలో ధైర్యంతో మరియు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగి దేశ అభివృద్ధికి పాటు పడాలని సూచిస్తూ భావితరాన్ని సరియైన మార్గంలో పయనించేందుకు చేయూతనందించాలని సూచించారు. వేడుకలలో భాగంగా పాఠశాలలో విద్యార్థుల అభివృద్ధికై అహర్నిషలు కృషి చేస్తున్న మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. మరియు వారికి బాల్యం గుర్తుకువచ్చేలా పలు వినోదభరితమైన క్రీడా పోటీలను నిర్వహించారు. మహిళ ఉపాధ్యాయులు ప్రదర్శించినటు వంటి "మహిళ సమాజానికి దేవత", "మహిళ మేలుకో – సమాజాన్ని ఏలుకో " మహి దినోత్సవం..... మహిళదినోత్సవం, మహిళ.... నీవే సమాజానికి ప్రతీక, స్త్రీ శక్తి.... అనంతమైన శక్తి నృత్యాలు చాలా ఆలోచింపజేశాయి మరియు మహిళ సిబ్బందిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, అధ్యాపక, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళల హామీలు నెరవేర్చాలి



**తిమ్మాపూర్, జనతా న్యూస్ :** ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలన్నింటినీ వెంటనే నెరవేర్చాలని తిమ్మాపూర్ మాజీ జెడ్పిటిసి ఉల్లెంగుల పద్మ, మాజీ ఎంపీపీ కేతిరెడ్డి వనిత డిమాండ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం ఉల్లెంగల పద్మ ఏకానందం, కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి ఘనంగా నిర్వహించారు. తిమ్మాపూర్ మండలం లోని మాజీ మహిళా ప్రజాప్రతినిధులను పద్మ ఏకానందం, కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. మహిళలందరూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. పసుపు కుంకుమ సైతం అందించుకున్నారు. మాజీ జడ్పిటిసి పద్మ, మాజీ ఎంపీపీ వనిత మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము మహిళలకు నెలకు 2500 ఇస్తానన్న హామీని నెరవేర్చలేదని అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలకు ఈ హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం నుండి లక్ష మంది మహిళలను హైదరాబాదుకు పిలిపించుకొని వారిని ఉత్త చేతులతో పంపినాడని, హామీలు అమలు చేయడంలో విఫలమయ్యాడని ఆరోపించారు. మహిళా సాధికారికతతో పాటు మహిళలకు ఇచ్చిన హామీలను అమలుపరచాల్సిందిగా కోరారు. అమలు చేయని పక్షంలో ప్రభుత్వానికి మహిళలే గుణపాఠం చెబుతారని అన్నారు.



గత ప్రభుత్వం మంచి కార్యక్రమాలు చేసి మహిళల, రైతుల మన్ననలు పొందినదని గుర్తు చేశారు. దొంగ హామీలతో ప్రజలను తప్పుదోవ పట్టించి, మాయమాటలతో అరచేతిలో వైకుంఠం చూపించి గద్దెని ఎక్కిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బూడిద ప్రేమలత, మాజీ ప్రజా ప్రతినిధులు మాతంగి స్వరూప, తిలక్ ప్రియ అశోక్ రెడ్డి, రెడ్డి త్రివేణి, వినోద, కిన్నెర సుజాత ఉమారాణి, విజయ, వినోద, నాయకులు అశోక్ రెడ్డి, మాతంగి లక్ష్మణ్, కిన్నెర సారయ్య, గాండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి

**జిల్లా జడ్జి ప్రతిమ**




కరీంనగర్,జనతా న్యూస్: ఉరుకుల పరుగుల జీవితంలో మహిళలు తప్పనిసరిగా వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ప్రతిమ అన్నారు. కుటుంబ బాధ్యతలు, ఉద్యోగ విధులను నిర్వహిస్తూనే తమకంటూ సమయం కేటాయించు కోవాలన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో రన్నర్స్, సైకిలిస్టుల అసోసియేషన్ ఆధ్వర్యంలో మూడు కిలోమీటర్లు వాకథాన్ కార్యక్రమం నిర్వహించారు. సుమారు 1200 మంది మహిళలు, యువతులు చేనేత వస్త్రాలు ధరించి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి ప్రతిమ జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలు, యువతులు ఉత్సాహంగా పాల్గొని మూడు కిలోమీటర్లు నడిచారు. స్టేడియం నుంచి భగత్ సింగ్ చౌరస్తా మీదుగా ప్రతిమ మల్టీప్లెక్స్ వరకు వెళ్లి వరకు తిరిగి స్టేడియానికి వచ్చినవారికి మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సబిత, నగరపాలక డిప్యూటీ కమిషనర్ స్వరూపారాణి, రన్నర్ సైక్లిస్టుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు మహేష్ పసుల, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ ఏసిపి కార్యాలయంలో.. మహిళా దినోత్సవ వేడుకలు



హుజురాబాద్ మార్చి 8 జనతా న్యూస్: హుజురాబాద్ ఏసిపి కార్యాలయంలో శనివారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మహిళా దినోత్సవం సందర్భంగా మహిళ పోలీసులు కేక్ కట్ చేశారు. హుజురాబాద్ ఏసిపి శ్రీనివాస్ జి సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీసులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహిళలు పురుషులతో సమానంగా ప్రతి రంగంలో ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. స్త్రీలు ఎక్కడ గౌరవించబడతారో అక్కడ దేవతలు కొలువుంటారనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ప్రతి మనిషి జీవితం ఒక తల్లి గర్భం నుంచే మొదలవుతుందని , స్త్రీలలో తల్లిని చూడాలన్నారు. కఠినమైన పోలీస్ ఉద్యోగంలో కూడా మహిళలు చాలా బాగా రాణిస్తున్నారని అన్నారు. మహిళ రక్షణ కోసం ప్రభుత్వం అనేక చట్టాలు చేసిందని, వారికి అన్యాయం జరిగితే మహిళా చట్టాలను ఉపయోగించుకోవాలని అన్నారు. అంతర్జాతీయ పోటీలలో కూడా మహిళలు తమ సత్తా చాటుతూ భారతదేశానికి ఎన్నో పథకాలు తీసుకువచ్చి దేశ గౌరవాన్ని మరింత పెంచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిఐ తిరుమల్ గౌడ్, జమ్మికుంట సిఐ లు వరగంటి రవి, కిషోర్లతోపాటు సబ్ డివిజన్ పరిధిలోని మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఢిల్లీ మహిళలకు సర్కారు శుభవార్త



**న్యూఢిల్లీ :** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం మహిళా సమృద్ధి యోజనను త్వర లోనే అమలు చేస్తామని ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా పేర్కొన్నా రు. ఇందులో భాగంగా అర్హులైన మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందజేస్తామన్నా రు. ఇందుకు సంబంధించి రూ.5100 కోట్లను కేటాయించేం దుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. "ఎన్నికల మేనిఫె స్టో హామీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీలో పేద మహిళలకు ఆర్థిక సాయం పథకాన్ని ఆమోదించింది. ఈ పథకం అమలును పర్యవేక్షించేందుకు తన నేతృత్వంలో ఓ కమిటీ ఏర్పాటు చేశాం" అని ముఖ్యమంత్రి రేఖా గుప్తా పేర్కొన్నారు. ఇందులో అశీష్ సూద్, పర్వేశ్ వర్మ, కపిల్ మిశ్రా వంటి సీనియర్ మంత్రులు కూడా ఉన్నారని చెప్పారు. ఈ పథకం కింద పేర్ల నమోదు కేసం ప్రత్యేకంగా వెబ్ పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తామన్నారు. దిల్లీ మహిళలకు ఆర్థిక సాయం పథకం ఆమోదం పొందిన విషయాన్ని భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా కూడా వెల్లడించారు. ఇటీవల జరిగిన ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారంలోకి వస్తే మహిళలకు నెలకు రూ.2500 ఆర్థిక సాయం అందజేస్తామని భాజపా ప్రచారం చేసింది. ఆమ్‌ఆద్మీ పార్టీ నెలకు రూ.2100 ఇస్తామని చెప్పగా.. భాజపా మాత్రం మరో నాలుగు వందలు పెంచింది. దీంతోపాటు పలు వ్యూహాలతో ముందుకెళ్లిన కాషాయ పార్టీ.. 70 అసెంబ్లీ స్థానాలకు గాను 48చోట్ల విజయం సాధించి అధికారం చేపట్టిన సంగతి తెలిసిందే.


## కాంగ్రెస్‌లో ఉంటూ బీజేపీ కోసం పనిచేస్తున్న వారిని ఫిల్టర్ చేయాలి

### కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ



**అహ్మదాబాద్:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో ఉంటూ భాజపా కోసం పనిచేస్తున్న కార్యకర్తలను, నేతలను గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. మన బాధ్యతలు నెరవేర్చేంత వరకు అధికారం ఇవ్వమని గుజరాత్ ప్రజలను అడగకూడదని వ్యాఖ్యానించారు. గుజరాత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి చేసిన ప్రసంగంలో రాహుల్ ఈ విధంగా మాట్లాడారు. తమ పార్టీ బాధ్యతలు నెరవేర్చే వరకు రాష్ట్ర ప్రజలు తమకు ఓటు వేయరని రాహుల్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. మూడు దశాబ్దాలుగా భాజపా అందించిన పాలన విఫలమైందని.. గుజరాత్ ప్రజలు కొత్త విజన్ కోసం వేచి చూస్తున్నారని అన్నారు. ఆశించిన విధంగా రాష్ట్రం ప్రగతి సాధించడం లేదని, కాంగ్రెస్ కూడా అందుకు సరైన మార్గాన్ని చూపించలేకపోతోందని అభిప్రాయపడ్డారు. "గుజరాత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల్లో రెండు రకాలున్నారు. నిజాయతీగా పనిచేస్తూ ప్రజలను గౌరవిస్తూ, వారి కోసం పోరాడుతూ, పార్టీ సిద్ధాంతాన్ని తమ గుండెల్లో పెట్టుకునేవారు ఒకరు. రెండో రకానికి వస్తే.. ప్రజలతో సంబంధాలు కొనసాగించకుండా వారితో దూరంగా ఉండటమే కాకుండా గౌరవం కూడా ఇవ్వరు. ఇందులో సగం మంది భాజపాతో ఉన్నారు" అని కీలక వ్యాఖ్యలు చేశారు.

## భారత్‌పై కుమ్మక్కై.. చైనా, పాక్ సంబంధాలపై ఆర్మీ చీఫ్



**న్యూఢిల్లీ :** చైనా, పాకిస్థాన్‌ను ఉద్దేశించి ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ రెండింటి మధ్య ఉన్న కుట్రపూరిత సంబంధాలను భారత్ తప్పక అంగీకరించాల న్నారు. ఈమేరకు ఒక జాతీయ మీడియా సంస్థ నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. "వర్చువల్ డొమైన్‌లో ఆ రెండు దేశాల మధ్య బంధం వందశా తంగా ఉంది. భౌతికంగా పరిశీలిస్తే.. చైనాలో తయారైన మిలిటరీ ఉత్పత్తులను పాక్ వినియోగిస్తోంది. రెండువైపుల నుంచి యుద్ధ ముప్పు ఉందనేది వాస్తవం. అలాగే వేసవి సమీపిస్తున్నకొద్దీ జమ్మూకశ్మీర్‌లో చొరబాట్లు పెరిగే అవకాశం ఉంది. సరిహద్దుల వెంబడి చొరబాట్లు తగ్గే సూచనలు కనిపించడం లేదు. ఉగ్రవాదుల కదలికలు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో భారత్ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉంది" అని ద్వివేది వెల్లడించారు. ఇక, ఉగ్రవాద కట్టడికి భారత సైన్యం గట్టి చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈవిషయంలో గణనీయమైన పురోగతి సాధించినట్లు తెలిపారు. 2018 నుంచి ఉగ్రవాద ఘటనల సంఖ్య 83 శాతం తగ్గాయన్నారు. కేవలం 45 మంది మాత్రమే ఉగ్ర కార్యకలాపాల వైపు ఆకర్షితులయ్యారని చెప్పారు. సైన్యం చర్యలతో పర్యటకం పెరిగిందన్నారు.

## కాలిఫోర్నియా గవర్నర్ రేసులో కమలాహారిస్..?



అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో అప్పటి ఉపాధ్యక్షురాలు కమలా హారిస్ ఓడిపోయిన విషయం తెలిసిందే. తాజాగా ఆమె కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఈ మేరకు పలు వార్తా పత్రికల్లో కథనాలు వెల్లడిస్తున్నాయి. ఇటీవల జరిగిన పలు కార్యక్రమాల్లో కాలిఫోర్నియా గవర్నర్‌గా పోటీకి సిద్ధమైనట్లు సూచనప్రాయంగా తెలిపారు. మరికొన్ని రోజుల్లో దీనిపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం గావిన్ న్యూసమ్ కాలిఫోర్నియా గవర్నర్‌గా వ్యవహరిస్తున్నారు. ఇక, ఆమె 2028 అధ్యక్ష ఎన్నికల్లో పోటీకి దూరంగా ఉండాలని యోచిస్తున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. దశాబ్దాలుగా కాలిఫోర్నియా వాసులు డెమోక్రట్లకే మొగ్గచూపుతున్నారు. దీంతో ఆమె ఈ ఎన్నికల్లో పోటీకి దిగితే.. తప్పక విజయం సాధిస్తారని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్‌పై డెమోక్రటిక్ అభ్యర్థి కమలాహారిస్ పోటీ చేసి ఓడిపోయారు. అధికారం చేజిక్కించుకోవడానికి కీలకమైన స్వింగ్ రాష్ట్రాలను సొంతం చేసుకుంటూ ట్రంప్ 312 ఎలక్టోరల్ ఓట్లతో విజయం సాధించగా, హారిస్ 226 ఎలక్టోరల్ ఓట్లను కైవసం చేసుకున్నారు. ఓటమి అనంతరం హారిస్ మాట్లాడుతూ.. కొన్నిసార్లు సానుకూల ఫలితాలకు సమయం పడుతుందని.. అంతేకాని గెలవలేమని కాదని పేర్కొన్నారు. స్వేచ్ఛ, న్యాయం, భవిష్యత్తు కోసం మళ్లీ నిలబడాల్సిన, నిమగ్నం కావాల్సిన సమయం ఇదేనని తన మద్దతుదారులకు పిలుపునిచ్చారు.

## కన్నడ నటి రన్యారావు శరీరంపై గాయాలున్నాయ్ : డీఆర్ఐ



**న్యూఢిల్లీ :** బంగారం అక్రమ రవాణా కేసులో అరెస్టైన నటి రన్యారావు వ్యవహారం సంచలనం సృష్టిస్తోంది. ఈ కేసుకు సంబంధించి ముమ్మర దర్యాప్తు కొనసాగుతోంది. కేసు విచారణలో భాగంగా నిందితురాలు గురించి డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ సంచలన విషయాలు బయటపెట్టింది. రన్యారావు శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. రన్యారావు.. వీఐపీ ప్రోటోకాల్స్‌ను దుర్వినియోగం చేస్తూ ఓ సిండికేట్ ముఠా బంగారం దందాలో భాగమైనట్లు గుర్తించామని డీఆర్ఐ తెలిపింది. ఆమె శరీరంపై పలుచోట్ల గాయాలున్నాయని పేర్కొంది. అయితే దుబాయ్‌కి వెళ్లడానికి చాలా కాలం ముందే తనకు ఈ గాయాలు అయ్యాయని నటి ఏజెన్సీకి తెలియజేసింది. దీంతో అవసరమైన వైద్య సాయం అందించాలని జైలు అధికారులను కోర్టు ఆదేశించింది. నిందితురాలు దర్యాప్తు సంస్థలకు పూర్తిగా సహకరించడం లేదని డీఆర్ఐ కోర్టుకు తెలియజేసింది. శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టగానే న్యాయమూర్తి ముందు నటి కంటతడి పెట్టుకున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇదిలాఉండగా..ఈ కేసుకు సంబంధించి మూడు రోజులపాటు విచారించేందుకు డీఆర్ఐకు అనుమతిస్తూ సంబంధిత న్యాయస్థానం శుక్రవారం ఆదేశాలు జారీచేసింది. రన్యారావు నుంచి డీఆర్ఐ అధికారులు ఇప్పటికే 14.2 కిలోల బంగారు బిస్కెట్లు, సుమారు రూ.2.06 కోట్ల విలువైన ఆభరణాలు, రూ.2.67 కోట్ల నగదు జప్తు చేసుకున్నారు. గత ఆరు నెలల్లో ఆమె 27 సార్లు దుబాయ్‌కు వెళ్లి వచ్చిందని, దాంతోపాటు సౌదీ అరేబియా, అమెరికా, పశ్చిమాసియా, ఐరోపా దేశాలకూ ఆమె ప్రయాణించినట్లు డీఆర్ఐ అధికారులు తాజా విచారణలో గుర్తించారు. మరోవైపు సంఘవిద్రోహ శక్తులతో ఆమెకు సంబంధాలు ఉన్నాయని ప్రాథమిక విచారణలో గుర్తించిన అధికారులు ఆ దిశగానూ విచారిస్తున్నారు. కాగా బెయిలు కోసం ప్రత్యేక న్యాయస్థానంలో రన్యారావు దాఖలు చేసిన పిటిషన్‌ను న్యాయమూర్తి తోసిపుచ్చిన విషయం తెలిసిందే.

## సుంకాలు తగ్గించడానికి భారత్ అంగీకారం : ట్రంప్



అమెరికాపై సుంకాల తగ్గింపునకు భారత్ అంగీకరించిందని యూఎస్ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొన్నారు. భారత్ అత్యధికంగా సుంకాలు వసూలుచేస్తోందని.. ఆ దేశంలో ఏవీ విక్రయించడానికి వీలు లేనంత భారంగా అవి ఉన్నాయన్నారు. ఈ అంశాన్ని లేవనెత్తడం..భారత్ చర్యలను తాము బహిరంగ పరచడం వల్ల సుంకాలను తగ్గించడానికి ఆ దేశం అంగీకరించిందని తెలిపారు. వైట్‌హౌస్‌లో జరిగిన సమావేశంలో అమెరికా అధ్యక్షుడు మరోసారి సుంకాల అంశాన్ని ప్రస్తావించారు. ఎలాన్ మస్క్ నేతృత్వంలోని టెస్లా త్వరలో భారత్‌లో అడుగుపెట్టనుంది. ప్రస్తుతం భారత్ కార్ల దిగుమతిపై 110శాతం సుంకాలు విధిస్తోంది. ఈ విషయంపై ఎలాన్ మస్క్ ఇప్పటికే పలుమార్లు భారత్‌పై బహిరంగానే విమర్శలు చేశాడు. ప్రపంచంలోనే కార్లపై అత్యధిక సుంకాలు విధించే దేశంగా అభివర్ణించాడు. తన సంస్థను సుంకాలు లేకుండా భారత్‌లో ప్రవేశపెట్టడానికి మస్క్ అనేక ప్రయత్నాలు చేసి విఫలమయ్యారు. ఈ క్రమంలోనే అమెరికా నుంచి దిగుమతి అయ్యే కార్లపై సుంకాలను పూర్తిగా తొలగించేలా ఆ దేశంతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరుగుతున్నాయి. అయితే భారత్ మాత్రం తక్షణమే సుంకాలను పూర్తిగా తొలగించే విషయంలో ఆచితూచి స్పందిస్తోంది. ఈ నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

### రష్యావి వద్దు.. భారత్ మా ఆయుధాలు కొనాలి..

భారత్ ఆయుధాల కోసం రష్యాపై ఆధారపడడాన్ని మానుకోవాలని యూఎస్ వాణిజ్యమంత్రి హెూవార్డ్ లుట్నిక్ అన్నారు. అప్పుడే భారత్, అమెరికా సంబంధాలు బలోపేతం అవుతాయని పేర్కొన్నారు. ప్రత్యామ్నాయంగా అధునాతన అమెరికన్ రక్షణ వ్యవస్థలను అందించడానికి తమ దేశం సిద్ధంగా ఉందని అన్నారు. యూఎస్ డాలర్‌ను భర్తీ చేయడానికి కొత్త కరెన్సీ కోసం బ్రిక్స్ యత్నిస్తే ఇరుదేశాల సంబంధాలు దెబ్బ తింటాయని వ్యాఖ్యానించారు. ఇరుదేశాల మధ్య వాణిజ్య సంబంధాలు న్యాయంగా ఉండాలని తాము కోరుకుంటున్నట్లు వెల్లడించారు. అలాగే తమతో ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవడానికి అమెరికన్ దిగుమతులపై సుంకాలను తగ్గించాలని న్యూఢిల్లీని కోరారు. భారత్, చైనా సహా పలు దేశాలపై భారీ సుంకాలు విధిస్తామని ట్రంప్ పలుమార్లు పేర్కొన్న విషయం తెలిసిందే. భారత్‌ను అధిక సుంకాల దేశంగా అభివర్ణిస్తూ.. తమ వస్తువులపై భారీగా సుంకాలు విధిస్తోందని ఆరోపించారు. ఏప్రిల్ 2న భారత్ చైనాలపై విధించే సుంకాలు.. అమెరికా దశను మార్చనున్నాయని అన్నారు. అమెరికా అధ్యక్షుడి వ్యాఖ్యలపై భాతర విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది. సుంకాలు, సుంకాలేతర అడ్డంకులను అధిగమించడానికి బహుళ రంగ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం (బీటీఏ) కింద అమెరికాతో సంబంధాలను మరింత బలోపేతం చేసుకుంటామని పేర్కొంది.

## కర్ణాటకలో విదేశీ పర్యటకులపై దాడి ఘటన.. ఒకరి మృతి



**బెంగళూరు:** కర్ణాటకలోని గంగావతి ప్రాంతంలో ఇతర రాష్ట్రాలు, విదేశాలకు చెందిన పర్యటకులపై గురువారం అర్ధరాత్రి దుండగులు దాడి చేసిన విషయం తెలిసిందే. కాలువలో గల్లంతైన ఒడిశాకు చెందిన బిబాస్ (42) అనే వ్యక్తి మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో ఇజ్రాయెల్‌కు చెందిన ఓ యువతి, మరో మహిళపై ముగ్గురు దుండగులు దాడి చేయడమే కాకుండా.. సామూహిక అత్యాచారానికి పాల్పడినట్లు బాధితులు కొప్పల్ పోలీసు సూపరింటెండెంట్ రామ్ ఎల్ అరసిద్దికి ఫిర్యాదు చేసినట్లు స్థానిక మీడియా సంస్థలు వెల్లడిస్తున్నాయి. నిందితుల కోసం గాలింపుచర్యలు కొనసాగుతున్నాయని.. త్వరలో వారిని అరెస్ట్ చేస్తామని పోలీసులు పేర్కొన్నారు.

## మోదీ ఖాతా నుంచి మహిళల పోస్టులు



**న్యూఢిల్లీ :** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నారీశక్తికి వందనం అంటూ దేశంలోని మహిళలకు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ అభివృద్ధి పథకాల ద్వారా ఎన్డీయే ప్రభుత్వం మహిళా సాధికారికతకు కృషి చేస్తోందని ఈసందర్భంగా వెల్లడించారు. ఈరోజు తన సోషల్ మీడియా ఖాతాలను మహిళలే నిర్వహిస్తున్నారని తెలిపారు. దానికి తగట్టుగానే మోదీ ఎక్స్ ఖాతా నుంచి చెస్ క్రీడాకారిణి ఆర్.వైశాలి వరుస పోస్టులు పెట్టారు. "నేను వైశాలి. మహిళా దినోత్సవం రోజున ప్రధాని మోదీ సోషల్ మీడియా ఖాతా నుంచి నేను పోస్టు చేయడం ఎంతో థ్రిల్లింగ్‌గా ఉంది. నేనొక చెస్ ప్లేయర్. ఎన్నో టోర్నీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించడం గర్వంగా అనిపిస్తుంటుంది. ఆరో ఏట నుంచి నేను చెస్ ఆడుతున్నాను. అది నాకొక ఉత్తేజకరమైన ప్రయాణం. మీరు ఎంచుకున్న మార్గంలో ఎన్ని అవరోధాలు ఎదురైనా మీ కలలు సాకారం చేసుకోవడానికి ముందుకుసా గండి. ఆడపిల్లలకు అండగా నిలవాలని తల్లిదండ్రులు, తోబుట్టువులను ఈసందర్భంగా కోరుతున్నాను. వారి సామర్థ్యంపై నమ్మకం ఉంచండి. వారు అద్భుతాలు చేయగలరు. నా అదృష్టంకొద్దీ నా తల్లిదండ్రులు, సోదరుడు (భారత గ్రాండ్ మాస్టర్ ప్రజ్ఞానంద) అండగా ఉన్నారు. నా సోదరుడితో ప్రత్యేక అనుబంధం ఉంది" అని రాసుకొచ్చారు. తర్వాత న్యూక్లియర్, స్పేస్ సైంటిస్ట్‌లు అయిన ఎలినా మిశ్రా, శిల్పి సోనీ.. మోదీ ఖాతా నుంచి పోస్టులు పెట్టారు. భారతదేశం సైన్స్ పరిశోధనలకు అత్యంత అనుకూలమైన ప్రదేశమన్నారు. మరింత ఎక్కుమంది మహిళలు ఈ రంగాన్ని ఎంచుకోవాలని కోరారు.

### నేను అనితా దేవిని..

నలందా జిల్లాకు చెందిన అనితాదేవి ప్రధాని ఖాతా నుంచి తన విజయాలు వెల్లడించారు. "నేను జీవితంలో ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. నా కాళ్ల మీద నిలబడి, సొంతంగా ఏదైనా సాధించాలనే తపన ఉండేది. 2016లో ఆ దిశగా అడుగేశాను. అప్పుడే స్టార్టప్‌లపై క్రేజ్ పెరుగుతోంది. నేను కూడా మాదోపుర్ ఫార్మర్స్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్‌ను ప్రారంభించాను. నాతో కలిసి పనిచేసిన మహిళలు స్వయంసమృద్ధి సాధించడం నాకు అత్యంత సంతోషాన్ని ఇచ్చింది. వారి కుటుంబాలు బాగుపడటం ఎంతో సంతృప్తిని ఇచ్చింది. ఆర్థిక స్వాతంత్ర్యం మహిళలకు గౌరవాన్ని ఇస్తుందని నా నమ్మకం. మీరు అంకిత భావం, కృషితో ముందుకు సాగాలని బలంగా అనుకుంటే ఏ శక్తి మిమ్మల్ని ఆపలేదు" అంటూ తన స్టోరీ వెల్లడించారు. తర్వాత ఫ్రాంటియర్ మార్కెట్ సీఈఓ అజైతా షా, డాక్టర్ అంజలీ అగర్వాల్ కూడా తమ ప్రయాణం గురించి వెల్లడించారు.

## మంత్రి కొండ సురేఖను కలిసిన కాంగ్రెస్ నేత ప్రణవ్

**ఇల్లందకుంట ఆలయ కమిటీ ఏర్పాటు.**

**దేవాలయాల సమస్యలపై వినతి పత్రం అందజేత**

**రాములోరి కళ్యాణానికి ఘనంగా ఏర్పాట్లు**



హుజురాబాద్, మార్చి 8 జనతా న్యూస్: హుజురాబాద్ నియోజకవర్గంలో దేవాలయల అర్చకుల సమస్యలపై దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖను హుజురాబాద్ నియోజకవర్గం వొడితల ప్రణవ్ శనివారం హైదరాబాద్‌లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అపర భద్రాద్రిగా పేరొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన కమిటీని త్వరలోనే నియమించి, బ్రహ్మోత్సవాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అన్ని ఏర్పాట్లు చేసి ఘనంగా నిర్వహిస్తామని మంత్రికి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని, ఇందులో భాగంగా హుజురాబాద్ నియోజకవర్గ దేవాలయాల సమస్యలు పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చినట్లు ప్రణవ్ తెలిపారు.

## స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో ఘనంగామహిళా దినోత్సవ వేడుకలు..

### కోర్సు పూర్తి చేసిన అభ్యర్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన సౌత్ జోన్ బిజెపి అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి....




**కరీంనగర్, జనతా న్యూస్:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ లోని డాటా ప్రో కంప్యూటర్స్ ప్రైవేట్ లిమిటెడ్ (పి ఎం కె కె స్కిల్ డెవలప్మెంట్ ) కేంద్రంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అతిథిగా హాజరైన బీజేపీ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రీ దేవి మాట్లాడుతూ పురుషులతో సమానంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని తెలిపారు. మహిళల హక్కుల కోసం, చట్టసభల్లో మహిళలకు అవకాశాలు కల్పించడానికి కేంద్రంలోని మోదీ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనంతరం పీఎం విశ్వకర్మ యోజన ట్రైనింగు పూర్తిచేసిన అభ్యర్థులకు, ఇతర కంప్యూటర్ కోర్సులు పూర్తి చేసి చేసిన వారికి బండారి గాయత్రి సర్టిఫికెట్స్ ప్రధానం చేశారు. ఇట్టి కార్యక్రమంలో డాటా ప్రో కరీంనగర్ సెంటర్ నిర్వాహకులు నిరంజన్ , హౌసింగ్ బోర్డ్ కాలనీ బిజెపి నాయకులు తోట సాగర్ తదితరులు పాల్గొన్నారు.

**మహిళా ఉద్యోగులకు సన్మానం..**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని బీజేపీ సౌత్ జోన్ అధ్యక్షురాలు బండారి గాయత్రి దేవి ఆధ్వర్యంలో కరీంనగర్ నగర పాలక సంస్థ మహిళా ఉద్యోగులను సత్కరించి, వారితో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, బిజెపి మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ , బీజేపీ మహిళా నాయకురాలు కాసర్ల లక్ష్మి, కన్నాంబ తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ క్లబ్లో మహిళా దినోత్సవం

### మహిళలను సన్మానించిన పారిశ్రామికవేత్త వర్ధినేని



హుజురాబాద్ మార్చి 8 జనతా న్యూస్: మహిళలు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ విశేషంగా రాణిస్తున్నారని ప్రముఖ పారిశ్రామికవేత్త వర్ధినేని రవీందర్రావు అన్నారు. హుజురాబాద్ పట్టణంలోని హుజురాబాద్ క్లబ్లో శనివారం మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న మహిళలను రవీందర్రావు ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గతంలో మహిళలకు విద్య ఉద్యోగ అవకాశాలు తక్కువగా ఉండేవని, కుటుంబానికి పరిమితం అయ్యేవారని గుర్తు చేశారు. కానీ నేటి కాలంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తున్నారని అన్నారు. మహిళలు తలచుకుంటే సాధించలేనిది ఏదీ లేదని అన్నారు. మహిళల్లో మరింత చైతన్యం రావాలని, రాజకీయ, ఆర్థిక, విద్య పారిశ్రామిక రంగాల్లో మరింతగా ఎదగాలని అన్నారు. సునీత విలియమ్స్ వంటి మహిళలు అంతరిక్షానికి కూడా వెళ్లడం గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# నేడు 'ఛాంపియన్స్' సమరం

## ఫైనల్ పోరుకు సిద్ధమైనా ఇండియా-న్యూజిలాండ్




ఛాంపియన్స్ ట్రోఫీ ముగింపునకు చేరుకుంది. టీమ్ ఇండియా, న్యూజిలాండ్ మధ్య ఆదివారం జరగనున్న ఫైనల్ పోరులో విజేత ఎవరో తేలనుంది. టోర్నీలో ఆడిన నాలుగు మ్యాచుల్లోనూ విజయాలు సాధించి భారత్ ఫైనల్ చేరుకుంది. మరోవైపు 50 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను ఓడించి న్యూజిలాండ్ ఫైనల్ పోరుకు సిద్ధమైంది. ఇంతకు ముందు గ్రూప్ దశలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో 44 పరుగుల తేడాతో టీమ్‌ఇండియా విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లకు 249 పరుగులు చేసింది. తర్వాత ఛేదనకు దిగిన న్యూజిలాండ్ 45.3 ఓవర్లలో 205 పరుగులకే ఆలౌట్ అయింది. అనంతరం సెమీస్‌లో 49.3 ఓవర్లకు 264 పరుగులకు ఆస్ట్రేలియా ఆలౌటైంది. టీమిండియా 48.1 ఓవర్లకు 6 వికెట్లు నష్టపోయి 267 పరుగులు చేసి ఆసీస్ మీద విజయం సాధించి... ఫైనల్‌కు దూసుకుపోయింది.

### టీమిండియా కొత్త వ్యూహం

భారత్ గ్రూప్ దశలో కివీస్‌పై విభిన్నమైన బౌలింగ్ ప్లాన్‌తో బరిలోకి దిగి విజయం సాధించింది. తొలి రెండు మ్యాచుల్లో ముగ్గురు పేసర్లు, ముగ్గురు స్పిన్నర్లతో ప్రత్యర్థి మీద బౌలింగ్ అటాక్ చేసింది. న్యూజిలాండ్, సెమీస్ (ఆస్ట్రేలియాతో) మ్యాచుల్లో ఇద్దరు పేసర్లు, నలుగురు స్పిన్నర్లతో వ్యూహరచన మార్చింది. కివీస్‌తో మ్యాచ్‌కు ముందు వరకు క్రికెట్ విశ్లేషకులు ఈ నిర్ణయంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అయితే తమ ప్లానింగ్ పక్కా హిట్ అని నమ్మిన రోహిత్ అండ్ టీమ్.. రెండు మ్యాచుల్లోనూ అదే ఆచరణలో పెట్టి అదరగొట్టింది. ఇప్పుడు ఫైనల్ మ్యాచ్‌లోనూ నలుగురు స్పిన్నర్ల వ్యూహమే అనుసరించనుంది.

### భారత్ దారిలో కివీస్?

ఫైనల్ మ్యాచ్‌లో కివీస్ కూడా ఆసీస్ మాదిరే భారత్ వ్యూహాన్ని అనుసరిస్తుందా? అనే చర్చ జరుగుతోంది. తుది పోరు కోసం న్యూజిలాండ్ కూడా నలుగురు స్పిన్నర్లను ఆడించే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం జట్టులో ఫుల్ టైమ్ స్పిన్నర్లుగా శాంట్నర్, బ్రేస్‌వెల్ మాత్రమే ఉన్నారు. రచిన్ రవీంద్ర, గ్లెన్ ఫిలిప్స్ ఉన్నా వాళ్లు పార్ట్ టైమర్లు మాత్రమే. ఈ నేపథ్యంలో మార్క్ చాప్‌మన్‌ను తీసుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే భారత్‌కు కాస్త ఇబ్బందులు తప్పవు. ఎందుకంటే ఇటీవల కాలంలో మన బ్యాటర్లు స్పిన్ విషయంలో ఇబ్బంది పడుతున్నారు. అయితే పిచ్ బట్టి తుది నిర్ణయం ఉంటుంది.

### తిప్పితేనే తిప్పలు తప్పేది!

న్యూజిలాండ్‌తో జరిగిన లీగ్ మ్యాచ్‌లో స్పిన్నర్లు బ్యాటర్లను ముప్పు తిప్పలు పెట్టారు. వరుణ్ చక్రవర్తి 5 వికెట్ల ఫీట్ కూడా సాధించాడు. కానీ సెమీస్‌లో స్పిన్నర్లు ఆ స్థాయిలో రాణించలేదు. పిచ్ సహకారం కూడా ఓ కారణమైనా.. ప్రభావం అయితే పెద్దగా కనిపించలేదు. ఫైనల్‌లో టీమ్‌ఇండియా గెలవాలంటే స్పిన్నర్లు మరోసారి మాయ చేయక తప్పదు. మంచి ఫామ్‌లో కనిపిస్తున్న కివీస్ సెంచరీ వీరులు రచిన్ రవీంద్ర, కేన్ విలియమ్సన్‌ను వేగంగా చుట్టేయాలి. లేదంటే వాళ్ల బ్యాటింగ్ బీభత్సం రెండో సెమీస్‌లో ఇప్పటికే మనం చూశాం కూడా.

### రో-కో ఏం చేస్తారు?

రోహిత్ శర్మ రిథమ్‌లోనే కనిపిస్తున్నాడు కానీ ఓ మోస్తారు ఇన్నింగ్స్ కూడా అతని నుంచి రావడం లేదు. టోర్నీలో నాలుగు మ్యాచుల్లో అతని హయ్యెస్ట్ స్కోరు 41 అంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. బాకీ పడ్డ ఆ భారీ ఇన్నింగ్స్ ఫైనల్ అయితే టీమ్ ఇండియాకు కప్ గ్యారెంటీ. అలాగే ఈ టోర్నీ తర్వాత వన్డేలకు రిటైర్మెంట్ ఇస్తాడనే వార్తలు వినవస్తున్న వేళ ఘనమైన ముగింపు రావాలి అని ఇండియన్ క్రికెట్ ఫ్యాన్స్ కోరిక. ఇక విరాట్ ఫామ్‌లోకి వచ్చేశాడు. పిచ్‌ల ప్రభావమో ఏమో.. మునపటి వేగం కనిపించడం లేదు. మోటివేషన్ బలంగా ఉంటే విరాట్ విశ్వరూపం మనం చూడొచ్చు అని గత అనుభవాలు చెబుతున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌కి మించిన మోటివేషన్ ఏముంటుంది. కాబట్టి కోహ్లీ నుంచి ఆ ఫాస్ట్ ఇన్నింగ్స్ ఇదే అవ్వాలి.

# జడేజా విలువ మాకు తెలుసు..

## అతను భారత క్రికెట్‌కు ఎంతో కీలకం: గంభీర్



భారత ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజాపై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ ప్రశంసలు కురిపించాడు. జడేజాను తక్కువ అంచనా వేస్తున్నారని, కానీ అతను ప్రపంచంలోని బెస్ట్ ఆల్‌రౌండర్లలో ఒకడని కొనియడాడు. అయితే జడేజా విలువ భారత డ్రెస్సింగ్ రూమ్‌కు తెలుసని గంభీర్ పేర్కొన్నాడు. 'రవీంద్ర జడేజా గురించి మనం ఎప్పుడూ పెద్దగా మాట్లాడమని నేను అనుకుంటున్నాను. అతను మూడు ఫార్మాట్లలో భారత క్రికెట్‌కు ఎంతో సేవ చేశాడు. జడేజా భారత క్రికెట్‌కు ఎంతో కీలకం. బ్యాటర్‌గా, బౌలర్‌గా మాత్రమే కాదు ఫీల్డర్‌గానూ అదరగొడుతున్నాడు. ప్రస్తుతం ప్రపంచంలోని టాప్ ఆల్‌రౌండర్ల జడేజా ఒకడు. అతని విలువ డ్రెస్సింగ్ రూమ్‌లో ఉన్న మాకు తెలుసు. జడేజా డ్రెస్సింగ్ రూమ్‌లో ఉండటం ఎంత ముఖ్యమో మాకు తెలుసు' అని గంభీర్ వివరించాడు. ప్రస్తుతం జరుగుతున్న ఛాంపియన్స్ ట్రోఫీలో జడేజా అదరగొడుతున్నాడు. మిడిల్ ఓవర్లలో అతను కీలకంగా మారుతున్నాడు. ఎక్కువగా వికెట్లు పడగొట్టకున్నా పరుగులు కట్టడి చేస్తున్నాడు. ఇప్పటివరకు నాలుగు మ్యాచ్‌ల్లో 4.78 ఎకానమీతో నాలుగు వికెట్లు పడగొట్టాడు.

**అవన్నీ పట్టించుకోం..** ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్‌ను గత కొన్ని మ్యాచ్‌లుగా ఐదో స్థానంలో ఆడిస్తున్నారు. అతను కీలకమైన పరుగులు చేస్తూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుంటున్నాడు. అక్షర్‌ను ఐదో స్థానంలో పంపడాన్ని కొంతమంది మాజీలు తప్పుబడుతున్నారు. దీనిపై గంభీర్ స్పందించాడు. 'ఎవరేం చెప్పినా మేం పట్టించుకోమని ఇంతకు ముందే సమాధానమిచ్చాము. అక్షర్ పటేల్ నాణ్యమైన ఆటగాడని నేను భావిస్తున్నాను. క్రికెట్ అంటే ఇలాగే ఆడాలి. ఈ విధంగానే ముందుకు వెళ్తాం. అక్షర్‌లో ఉన్న సత్తా మాకు తెలుసు. అతడిని ఐదో స్థానంలోనే కొనసాగిస్తాం. తద్వారా అతడు మరింత రాణిస్తాడు' అని గంభీర్ పేర్కొన్నాడు. కేఎల్ రాహుల్‌ను ఆరో స్థానంలో పంపడంపై కూడా భారత కోచ్ మాట్లాడాడు. ఏ స్థానంలో ఆడుతున్నామనేది ముఖ్యం కాదని, ఏ మేరకు ప్రభావం చూపతున్నామనేది ముఖ్యమని తెలిపాడు. తుది జట్టులో ఉండటం గురించి మాత్రమే ఆలోచించాలని, జట్టు అవసరాలకు తగ్గట్టుగా నడుచుకోవాలి. కేఎల్ రాహుల్ ఆ పనిని చాలా సంతోషంగా చేస్తున్నాడు' అని గౌతీ అన్నాడు.

# రోహిత్‌ను ప్రశ్నించేందుకు ఆమెకున్న అర్హతలేంటి..? : భజ్జీ మండిపాటు



ఛాంపియన్స్ ట్రోఫీ-2025 సమయంలో టీమిండియా సారథి రోహిత్ శర్మ ఫిట్‌నెస్‌ను ఉద్దేశిస్తూ కాంగ్రెస్ మహిళా నేత షామా మొహమ్మద్ కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ట్రోఫీలో భాగంగా ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ కంగారు జట్టును ఓడించింది. దీంతో మరోసారి కెప్టెన్సీ గురించి ప్రస్తావిస్తూ ఆమె రోహిత్‌పై ప్రశంసలు కురిపించారు. షామా తీరుపై స్పందించిన మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ మండిపడ్డారు. క్రీడలపై సరైన అవగాహన లేకుండా ఆమె రోహిత్‌పై ఈవిధంగా ఎలా మాట్లాడగలరంటూ భజ్జీ ప్రశ్నించారు. "రోహిత్ శర్మ ఫిట్‌నెస్, సారథ్యం గురించి చర్చించుకునే వ్యక్తులు ఉంటారు. కానీ, అతడి ఫిట్‌నెస్‌ని ఉద్దేశిస్తూ కీలక వ్యాఖ్యలు చేసిన ఆమెను ఒక ప్రశ్న అడగాలనుకుంటున్నా. ఆమె బీసీసీఐలో భాగమా..?లేదా ఫిట్‌నెస్‌ను పరిశీలించే ఏదైనా సంస్థలో సభ్యురాలా..? క్రీడల విషయానికి వస్తే అందులో ఆమె సాధించిన విజయాలేంటి..? వీటికి ఆమె సమాధానం చెప్పగలరా..?. ఒక వ్యక్తిని ప్రశ్నించడం ఎంతో సులభం. కానీ, ఇక్కడ ఒక విషయం గమనించాలి. అవతలి వారిపై ఒక వేలు చూపిస్తే అదే సమయంలో.. మిగిలిన నాలుగు వేళ్లు మనల్నే చూపిస్తాయన్న విషయం అర్థం చేసుకోవాలి" అంటూ ఓ జాతీయ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో పాల్గొన్న భజ్జీ.. కాంగ్రెస్ నేతకు గట్టి కౌంటర్ ఇచ్చారు.

**అతడు నిస్వార్థపరుడు..** "దేశానికి ప్రాతినిధ్యం వహిస్తూ మైదానంలోకి దిగినప్పుడు ఒక ఆటగాడి పరిస్థితి, అతడు ఎంత ఒత్తిడికి లోనవుతాడనే విషయం మరో క్రికెటర్‌కి మాత్రమే తెలుసు. ఆ ఒత్తిడిని తట్టుకుని జట్టును ముందుకు తీసుకెళ్లే బాధ్యత అతడిపై ఉంటుంది. అదే సమయంలో అతనూ ఆటపై దృష్టిసారించాల్సి ఉంటుంది. ఇది బయట నుంచి చూసేవారికి ఎలా అర్థం అవుతుంది..?రోహిత్ శర్మ దేశం కోసం ఎంతో శ్రమిస్తాడు. అతడు నిస్వార్థపరుడు. తన ప్రయోజనాల కంటే జట్టుకే ప్రాధాన్యమిస్తాడు. అతడి లాంటి సారథి ఉండడం గొప్ప విషయం" అంటూ ప్రశంసలు కురిపించారు.

# సాకులతో కాదు.. బాగా ఆడితే గెలుస్తారు

## అశ్విన్ చురకలు



ఛాంపియన్స్ ట్రోఫీలో టీమ్‌ఇండియా అదరగొడుతోంది. ఓటమి ఎరుగకుండా ఫైనల్‌కు చేరింది. ఆదివారం టైటిల్ పోరులో న్యూజిలాండ్‌తో అమీతుమీ తేల్చుకోనుంది. అయితే, ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తుండగా.. టీమ్‌ఇండియా మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరుగుతున్న విషయం తెలిసిందే. భద్రతా కారణాల వల్ల భారత జట్టు అక్కడికి వెళ్లడానికి నిరాకరించింది. దీంతో టీమ్‌ఇండియా మ్యాచ్‌లు దుబాయ్‌లో నిర్వహిస్తున్నారు. ఒకే వేదికపై మ్యాచ్‌లు ఆడటం వల్ల భారత్‌కు ప్రయోజనం చేకూరుతోందని పలు దేశాల మాజీలు విమర్శిస్తున్నారు. దీనిపై భారత మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ స్పందించాడు. బాగా ఆడితే టోర్నమెంట్లను గెలుస్తారని, సాకులతో కాదని అశ్విన్ చురకలంటించాడు. 'టోర్నమెంట్‌లను ఆటతీరును బట్టి గెలుస్తారు. సాకులతో కాదు. దుబాయ్‌లో ఆడడం వల్ల ప్రయోజనం గురించి మా కెప్టెన్, కోచ్‌ని ప్రశ్నిస్తే నేను నవ్వుకుంటున్నా. 2009 ఛాంపియన్స్ ట్రోఫీకి దక్షిణాఫ్రికా ఆతిథ్యమిచ్చింది. ఆ జట్టు తమ అన్ని మ్యాచ్‌లను ఒకే వేదికపై ఆడింది. అప్పుడు సఫారీలు నాకౌట్‌కు అర్హత సాధించలేకపోయారు. సెమీస్‌కు రాకపోవడం దక్షిణాఫ్రికా తప్పు కాదు. మంచి క్రికెట్ ఆడటం వల్లనే ఇతర జట్లు క్వాలిఫై అయ్యాయి. టీమ్‌ఇండియా బాగా ఆడటం వల్లే ఫైనల్‌కు చేరింది. ఫైనల్‌లో ఏం జరుగుతుందో తెలీదు. భారత్ బాగా ఆడి తుది పోరుకు అర్హత సాధించింది. అంతే తప్ప ఇతర కారణాలతో కాదు. టీమ్‌ఇండియా చివరిగా దుబాయ్‌లో కొవిడ్ సమయంలో ఆడింది. తర్వాత న్యూజిలాండ్, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా దుబాయ్‌లో ఆడాయి. 2023 వరల్డ్ కప్‌లో మేం తొమ్మిది వేదికలపై ఆడాం. నేను జట్టుతో కలిసి ప్రయాణించా. గంటన్నర విమానంలో ప్రయాణిస్తే శరీరంలో లాక్టిక్ యాసిడ్ పెరుగుతుందని సౌతాఫ్రికా క్రికెటర్ డేవిడ్ మిల్లర్ అన్నాడు. నేనూ దానితో ఏకీభవిస్తున్నా. కానీ, మ్యాచ్‌ల షెడ్యూల్ అనేది భారత జట్టు చేతుల్లో లేదని మీరు అర్థం చేసుకోవాలి. మ్యాచ్ వేదికలను ఐసీసీ నిర్ణయించింది. ఈ షెడ్యూల్ జై షా ఐసీసీ ఛైర్మన్ కాకముందే ఫిక్స్ చేశారు. భారత పర్యటనకు వచ్చి టెస్టు సిరీస్‌లో ఓడిన జట్టు పిచ్‌ల గురించి విమర్శిస్తుంది. విదేశాల్లో సిరీస్‌లు ఆడి ఓడిపోయినప్పుడు మాత్రం టీమ్‌ఇండియా ఇలా చేయదు' అని అశ్విన్ పేర్కొన్నాడు.




## మారుతి సుజుకీ.. హీరో ఫిన్‌కార్ప్‌తో ఒప్పందం

కొత్త, పాత కార్ల కొనుగోలుదారులకు రుణ సౌకర్యాన్ని అందించడానికి మారుతి సుజుకీ ఇండియా లిమిటెడ్.. హీరో ఫిన్‌కార్ప్ లిమిటెడ్‌తో ఒక అవగాహన ఒప్పందంపై సంతకం చేసినట్లు శనివారం ప్రకటించింది. ఈ ఒప్పందం..రెండు కంపెనీల సీనియర్ అధికారుల సమక్షంలో అధికారికంగా జరిగింది. వీరిలో మారుతి సుజుకీ మార్కెటింగ్ సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ, మారుతి సుజుకీ ఫైనాన్స్ డ్రైవింగ్ స్కూల్ జనరల్ మేనేజర్ విశాల్ శర్మ ఉన్నారు. హీరో ఫిన్‌కార్ప్ తరఫున ఎండీ అభిమన్యు ముంజాల్, ఇతర సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లు హాజరయ్యారు. ఈ ఒప్పందంతో మారుతి సుజుకీ ఇండియా 40 కంటే ఎక్కువ రిటైల్ ఫైనాన్స్ భాగస్వాములను కలిగి ఉంది. దీంతో వినియోగదారుల విభిన్న అవసరాలకు అనుగుణంగా వారికి విస్తృత శ్రేణి ఫైనాన్స్ ఎంపికలు లభిస్తాయని మారుతీ పేర్కొంది. మారుతి సుజుకీతో ఈ భాగస్వామ్యం ప్రతి భారతీయుడికి కారు యాజమాన్యాన్ని సులభతరం చేసి, మరింత అందుబాటులోకి తీసుకువస్తుందని హీరో ఫిన్‌కార్ప్ ఎండీ అభిమన్యు ముంజాల్ అన్నారు.

## నాయుడుపేటలో సోలార్ సెల్ ప్లాంటు




**హైదరాబాద్:** కార్యకలాపాల విస్తరణలో భాగంగా ఆంధ్రప్రదేశ్‌లోని నాయుడుపేటలో కొత్త సోలార్ సెల్ ప్లాంటు ఏర్పాటు చేయనున్నట్లు ప్రీమియర్ ఎనర్జీస్ వెల్లడించింది. 169 ఎకరాల్లో రూ.1,700 కోట్ల పెట్టుబడితో 4 గిగా వాట్ల సామర్థ్యంతో దీన్ని ఏర్పాటు చేస్తున్నట్లు సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ చిరంజీవి సలుజా పేర్కొన్నారు. భూమి కేటాయింపు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో ఒప్పందం కుదిరిందని శుక్రవారం ఇక్కడ వెల్లడించారు. సెల్ తయారీ పూర్తిగా దేశీయంగా జరగాలన్న కేంద్ర ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొత్త ప్లాంటు ఉంటుందని పేర్కొన్నారు. భౌగోళిక వికేంద్రీకరణతో పాటు, ముడి సరకుల దిగుమతికి ఓడరేవు దగ్గరగా ఉండటం వల్లే నాయుడుపేటను ఎంచుకున్నామని.. దీనివల్ల తమిళనాడులోని సోలార్ మాడ్యూల్ తయారీదారులకు సెల్‌లు అందించడం తేలికవుతుందని వివరించారు. 2026 జూన్ కల్లా కొత్త ప్లాంటులో ఉత్పత్తి ప్రారంభమయ్యే అవకాశాలున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో పెట్టుబడులు కొనసాగిస్తాం: తెలంగాణలోని సీతారాంపూర్‌లో 75 ఎకరాల్లో రూ.3,000 కోట్ల పెట్టుబడితో 4 గిగావాట్ల సోలార్ సెల్, 4 గిగా వాట్ల సోలార్ మాడ్యూళ్ల ఉత్పత్తి ప్లాంటు ఏర్పాటు చేసేందుకు గత ఏడాది జనవరిలో నిర్ణయించామని పేర్కొన్నారు. మాడ్యూళ్ల ఉత్పత్తి ప్లాంటును ఇక్కడే ఏర్పాటు చేస్తున్నామని, ఇందులో 3,500 మందికి ఉపాధి లభిస్తుందని తెలిపారు. ఇప్పటికే ఫ్యాబ్‌సిటీలోని ప్లాంటులో 5,000 మంది ఉద్యోగాలున్నారని పేర్కొన్నారు. సంస్థ విస్తరణ కోసం గత ఏడాది డిసెంబరులో 125 ఎకరాల భూమి కోసం తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్నామని, దీనిపై రూ.1,700 కోట్ల పెట్టుబడులు పెట్టే ఆలోచనలున్నాయని తెలిపారు. మహేశ్వరంలో ఏర్పాటు చేస్తున్న 1 గిగా వాట్ మాడ్యూల్స్, 1 గిగా వాట్ సెల్ ప్లాంటు కోసం రూ.800 కోట్ల పెట్టుబడులు పెట్టామని, ఇక్కడ 1,500 మందికి ఉద్యోగాలు లభిస్తున్నాయని పేర్కొన్నారు. ఈ ప్లాంటులో జూన్ కల్లా ఉత్పత్తి ప్రారంభం అవుతుందని తెలిపారు. భోపాల్, రాజస్థాన్, గుజరాత్‌లకూ కార్యకలాపాలు విస్తరించేందుకు ప్రణాళికలున్నాయని ఆయన వెల్లడించారు.

# అల్ట్రావయలెట్ ఈవీకి 48 గంటల్లో 20వేల బుకింగ్‌లు

## ఆఫర్ పొడిగింపు

విద్యుత్ మోటార్ సైకిళ్లు తయారుచేసే స్టార్టప్ సంస్థ అల్ట్రావయలెట్ తొలిసారిగా దేశీయ మార్కెట్‌లోకి లాంచ్ చేసిన ఈవీ స్కూటర్ మంచి డిమాండ్ సొంతం చేసుకుంది. టెసెరాక్ట్ పేరుతో తీసుకొచ్చిన ఈ బైక్ ప్రీ బుకింగ్ మొదలైన 48 గంటల్లోనే 20వేలకు పైగా ప్రీ బుకింగ్‌లు నమోదైంది. ఈ విషయాన్ని కంపెనీ తాజాగా వెల్లడించింది. టెసెరాక్ట్ స్కూటర్ ప్రారంభ ధర రూ.1.20 లక్షలుగా (ఎక్స్‌షోరూమ్) కంపెనీ నిర్ణయించింది. అయితే తొలి 10 వేల మంది కస్టమర్లకు మాత్రమే ఈ ధరకు విక్రయిస్తామని లాంచింగ్ సమయంలోనే తెలిపింది. మార్చి5 నుంచి ఈవీ ప్రీ బుకింగ్‌లు ప్రారంభమయ్యాయి. మొదలైన 48 గంటల్లోనే 20వేల ప్రీ బుకింగ్‌లను అందుకుంది. దీంతో కంపెనీ కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 50 వేల వాహనాలనూ లాంచ్ ధరతోనే విక్రయించాలని నిర్ణయించుకుంది. ఈవిషయాన్ని తాజాగా వెల్లడించింది. అంటే 50వేల బుకింగ్‌ల తర్వాత అల్ట్రావయోలెట్ టెసెరాక్ట్ ధర రూ.1.45 లక్షలుగా ఉండనుంది. ఎలక్ట్రిక్ స్కూటర్ డెలివరీలు 2026 మొదటి త్రైమాసికం నుంచి ప్రారంభమవుతాయని కంపెనీ తెలిపింది. రూ.999 వెచ్చించి ప్రీ-బుకింగ్ చేసుకోవచ్చని వెల్లడించింది. ఇక ఫీచర్ల విషయానికొస్తే.. ఈ స్కూటర్ 7 అంగుళాల టీఎఫ్‌టీ డిస్‌ప్లేతో వస్తోంది. సీటు దిగువ భాగంలో 34 లీటర్ల స్టోరేజీ ఇచ్చారు. రైడ్ అనలిటిక్స్ సదుపాయం ఉంది. సేఫ్టీ కోసం ఫ్రంట్, రియర్ రాడార్ టెక్, బ్లైండ్ స్పాట్ మానిటరింగ్, కొలిజన్ అవాయిడెన్స్, ఓవర్‌టేక్ అలర్ట్స్, లేన్ ఛేంజ్ అసిస్ట్, రియర్ కొలిజన్ అలర్ట్, ఇంటిగ్రేటెడ్ డాష్‌క్యామ్, హ్యాండిల్ బార్ వద్ద హాప్టిక్ ఫీడ్‌బ్యాక్ వంటి సదుపాయాలు ఉన్నాయి. ఇందులో 6కెడబ్ల్యూహెచ్ బ్యాటరీ అమర్చారు. సింగిల్ ఛార్జ్‌తో ఈ స్కూటర్ 261 కిలోమీటర్ల ఐడీసీ రేంజ్ ఇస్తుందని కంపెనీ చెబుతోంది. ఇందులో అమర్చిన ఎలక్ట్రిక్ మోటార్ 20 హెచ్‌పీ పవర్‌ను ఉత్పత్తి చేస్తుంది. కేవలం 2.9 సెకెన్లలో 0 నుంచి 80 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుందని కంపెనీ తెలిపింది. టాప్‌స్పీడ్ 125 కిలోమీటర్లుగా పేర్కొంది. ఎనిమిదేళ్ల పాటు బ్యాటరీపై వారెంటీ ఇస్తున్నట్లు కంపెనీ తెలిపింది.








# ఆ విషయంలో ఆలియా చాలా బెటర్

సినిమా ఎలా ఉన్నా.. సక్సెస్ అని చెప్పుకునే రోజులు లేవిప్పుడు. సినిమా ఫలితాన్ని నటీనటులు ఓపెన్‌గానే చెప్పేస్తున్నారు. రిలీజ్ అయిన వెంటనే వాళ్లకి రిజల్ట్ తెలిసినా బిజినెస్ పరంగా ఏవో లావాదేవీలు ఉంటాయి కాబట్టి అప్పటికైతే సైలెంట్‌గా ఉంటున్నారు. కానీ తర్వాత తర్వాత మాత్రం ఓపెన్ అయిపోతున్నారు... జిగ్రాలో ఆలియా అద్భుతంగా నటించారు. తను ఆల్ఫా లేడీ అంటూ ఈ మధ్య ఆలియా భట్‌ని తెగ పొగిడేశారు సమంత. నటన పరంగా సమంత మాత్రమే కాదు.. చాలా మంది కాంప్లిమెంట్లు ఇచ్చేశారు ఆలియాకు. కానీ, సినిమా రిజల్ట్ అనుకున్నట్టే వచ్చిందా అంటే నో.. దీని గురించి రీసెంట్‌గా మాట్లాడారు ఆలియా. జిగ్రా తన డ్రీమ్ ప్రాజెక్ట్ అని చెప్పారు ఆలియా. దర్శకుడు వాసన్ బాలా ఎంతో కష్టపడి తీసినా, ఫలితం వేరేగా వచ్చింది.. అలాగని నిరాశపడిపోయి కూర్చోలేం కదా.. అన్నది ఆలియా చెబుతున్న మాట. అంతే కాదు.. తనకు నటనంటే ఇష్టమని, సినిమా అంటే ప్రాణమని.. అందుకే జయాపజయాలకు అతీతంగా సినిమాలు నిర్మిస్తున్నాననీ అంటున్నారు ఆల్ఫా లేడీ. ప్రస్తుతం ఆల్ఫాలో నటిస్తున్నారు ఆలియా. జయాపజయాలు ఆమెను ఏమాత్రం ప్రభావితం చేయవట. హిట్ వచ్చిందని ఖుషీ అవ్వడం, ఫ్లాప్ వచ్చిందని కుంగిపోవడం తనకు తెలియదంటారు ఈ లేడీ. ఓటమి ఎదురైనప్పుడు బాధ కచ్చితంగా ఉంటుందని, అయితే దాన్నుంచి చాలా త్వరగా బయటపడతాననీ, ఎవరైనా సరే దీన్ని ప్రాక్టీస్ చేయాలని సలహా ఇస్తున్నారు మిసెస్ రణ్‌బీర్ కపూర్ గతంతో పోలిస్తే ఇప్పుడు కాస్త స్పీడు తగ్గించారు ఆలియా. వేగంగా వెళ్లి ఫ్లాప్‌లు తెచ్చుకోవడం కన్నా, ఆచి తూచి అడుగులు వేసి మంచి సినిమాలు చేయాలని ఇలా ప్లాన్ చేసుకున్నారా? అనే టాక్ బాలీవుడ్‌లో బాగానే వినిపిస్తోంది.

# జటాధరలో సోనాక్షి సిన్హా

తెలుగు సినిమాల్లో నటించేందుకు బాలీవుడ్ తారలు ఆసక్తి చూపిస్తున్నారు. ప్రియాంకా చోప్రా, అలియాభట్, దీపికా పదుకొణె, జాన్వీకపూర్, అనన్యపాండే వంటి భామలు ఇప్పటికే తెలుగు సినిమాల్లో నటించి అలరించారు. ఇప్పుడు వీరి జాబితాలో సోనాక్షి సిన్హా చేరారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌లతో బీటౌన్‌లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్నారు సోనాక్షి. ఇటీవల 'హీరామండి'తో అలరించిన ఆమె టాలీవుడ్ ఎంట్రీకి సిద్ధమయ్యారు. సుధీర్‌బాబు హీరోగా నటిస్తోన్న 'జటాధర'తో ఆమె తెలుగులోకి అడుగుపెడుతున్నారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్రబృందం శనివారం పోస్టర్ విడుదల చేసింది. ప్రస్తుతం ఇది ప్రేక్షకుల దృష్టిని ఆకర్షిస్తోంది. పాన్ ఇండియా సినిమాగా ఈ చిత్రం తెరకెక్కుతోంది. వెంకట్ కల్యాణ్ దర్శకత్వం వహిస్తున్నారు. ప్రేరణ అరోరా సమర్పణలో సుధీర్‌బాబు ప్రొడక్షన్స్ పతాకంపై నిర్మితమవుతోంది. 'శాస్త్రీయ, పౌరాణిక అంశాల మేళవింపుతో ఈ కథను రాశారు. ఈ రెండు జానర్స్‌కు చెందిన ప్రపంచాల్ని వెండితెరపై చూస్తున్నప్పుడు ప్రేక్షకులు ఓ సరికొత్త అనుభూతి పొందుతారని సుధీర్‌బాబు తెలిపారు.



# టాలీవుడ్‌కు జాన్వీ ఫుల్‌టైమ్

రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా ఫ్యాన్స్ తలచుకుంటే ట్రెండింగ్‌కి కొదవా అన్నట్టుంది పరిస్థితి. నిన్నటి నుంచి ఏక్‌ధమ్ ట్రెండ్ అవుతూనే ఉన్నారు జాన్వీ కపూర్. ఇంతగా ట్రెండ్ కావడానికి బర్త్ డే సెలబ్రేషన్స్ మాత్రమే రీజనా.. అంటే.. అదేంటి గురూ అలా అంటున్నారు.. నెక్స్ట్ టాలీవుడ్‌ని ఏలేది ఆ అమ్మాయే అని అంటున్నారు ఫ్యాన్స్. చుట్టమల్లే చుట్టేసింది మన జాన్వీ కపూర్. మొన్న మొన్నటిదాకా బాలీవుడ్‌కే పరిమితమైనా.. ఏనాడూ ఆమెని పొరుగమ్మాయిలా చూడలేదు మనవాళ్లు. తెలుగు సినిమాలు చేసేయ్ అమ్మా అని బుజ్జగిస్తూనే ఉన్నారు. ఆ మాటలు విన్న శ్రీదేవి తనయ దేవరతో ఎంట్రీ ఇస్తే సినిమా బ్లాక్‌బస్టర్ టాక్ తెచ్చుకుంది. దేవరలో జాన్వీని చూసి మా తంగం అనుకున్నారంతా. దేవర సెకండ్ పార్టు కోసం ఆల్రెడీ 2026లో కాల్షీట్ కేటాయించేశారు ఈ బ్యూటీ. ఇప్పుడు మాత్రం రామ్‌చరణ్ సినిమా షూటింగ్‌తో యమా బిజీగా ఉన్నారు. ఈ సినిమా నుంచి వచ్చిన జాన్వీ లుక్ అదిరిందంటున్నారు అభిమానులు. ఆర్సీ 16 షూట్ కంప్లీట్ కాగానే అల్లు అర్జున్ - అట్లీ సినిమా యూనిట్‌తో జాయిన్ అవుతారట శ్రీదేవి తనయ. ఐకాన్ స్టార్ పక్కన అద్భుతమైన రోల్ కుదిరిందంటూ హ్యాపీగా ఉన్నారట జాన్వీ. డ్యాన్సుల్లో బన్నీని ఈక్వెల్ చేయడానికి ఇప్పటి నుంచే కాసింత స్పెషల్‌గా శ్రద్ధ పెడుతున్నారట. తెలుగులో ఒకటికి మూడు సినిమాలు చేతిలో ఉన్నాయి జాన్వీకి. ముగ్గురు లీడింగ్ హీరోల మూవీస్‌లో చేస్తున్నారు. సో, అడపాదడపా బాలీవుడ్ మూవీస్ చేసినా, ఫుల్ టైమ్ తెలుగుకే అలాట్ చేసేయాలని ఫిక్స్ అయిపోయినట్టున్నారు సిల్వర్‌స్క్రీన్ తంగం.

EDITED, PRINTED PUBLISHED AND OWNED BY YAMSANI SHIVA KUMAR, PRINTED AT SRI BALAJI PRINTING PRESS, H.NO : 4-4-85, KARIMNAGAR-504001 DISTRICT TELANGANA PUBLISHED AT H.NO:6-2-7A, HANMANWADA, JAGITYAL, VIL & MDL.DIST.KARIMNAGAR 506327 EDITOR : YAMSANI SHIVA KUMAR RNI NO: TELTEL/2014/55206, CELL NO: 79-89867251 Email: janathadaily@gmail.com